నవతెలంగాణ

1

మెదక్

ఆదివారం | 24 నవంబర్ 2024 | www.navatelangana.com

గంజాయి సాగు చేసిన వ్యక్తికి ఐదేళ్లు జైలు



నవతెలంగాణ-మునిపల్లి

గంజాయి మొక్కలు సాగు చేసిన వ్యక్తికి ఐదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.25000 జరిమానా విధిస్తూ కోర్టు తీర్పునిచ్చింది. మండలంలోని పెద్దలోడి గ్రామానికి చెందిన మంగలి వెంకటేశం తన పంట పొలంలో 36 గంజాయి మొక్కలు సాగు చేస్తుండగా.. ఎక్సైజ్ సీఐ మధుబాబు ఆధ్వర్యంలో 2018లో దాడులు చేసి మొక్కలు స్వాధీనం పరుచుకుని కేసు నమోదు చేశారు. ఆ కేసును విచారించిన సంగారెడ్డి జిల్లాలోని ఫస్ట్ అడిషనల్ డిస్టిక్ట్ న్యాయమూర్తి జయంతి.. గంజాయి సాగుచేసిన వెంకటేశానికి ఐదేళ్ల జైలు శిక్షతోపాటు రూ.25000 జరిమానా విధిస్తూ శనివారం తీర్పునిచ్చింది. అక్రమంగా గంజాయి సాగు చేసిన వ్యక్తికి శిక్ష పడడానికి అన్ని రకాల చర్యలు చేపట్టిన ఎక్సైజ్ సీఐ మధుబాబుతో పాటు సిబ్బందిని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వి.బి. కమలహాసన్ రెడ్డి, హైదరాబాద్ డిప్యూటీ కమిషనర్ కేఏబి శాస్త్రి అభినందించారు.

సెంట్రల్ జైలును సందర్శించిన న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి



నవతెలంగాణ-కంది

జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాలతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మెన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సూచనలతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్ శనివారం కంది మండల కేంద్రంలోని జిల్లా సెంట్రల్ జైలును అకస్మాత్తుగా తనిఖీ చేశారు. జైలు ఆవరణం మొత్తం తిరిగి పరిశీలించారు. జైలులో ఉన్న సదుపాయాలను, భోజనం గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఖైదీల బ్యారక్‌లను పరిశీలించి.. వారికీ కావాల్సిన అవసరాలు, సదుపాయాలు అందించేలా చూడాలని జైలు సూపరింటెండెంట్‌కు సూచించారు. ఖైదీలకు సమయానికి బెయిల్స్, ములాఖత్ అందుతు న్నాయా లేదా ఖైదీలను అడిగి తెల్సుకున్నారు. కేసులు పరిష్కరించేందుకు న్యాయ సేవలు పొందేందుకు ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కళాకారులకు చేయూతనిస్తాం





తెలంగాణ సాంస్కృతిక శాఖ చైర్మన్ డాక్టర్ వెన్నెల

నవతెలంగాణ-రామచంద్రాపురం

రాష్ట్రంలో పల్లె పల్లెకు తిరుగుతూ కళాకారులకు చేయూతనిస్తామని రాష్ట్ర సాంస్కృతిక శాఖ చైర్మెన్ డాక్టర్ వెన్నెల తెలిపారు. కాంగ్రెస్ నాయకులు తెల్లాపూర్ మున్సిపల్ కౌన్సిలర్ కొల్లూరు భరత్ ఆధ్వర్యంలో తెల్లాపూర్‌లోని గద్దర్ చౌక్ వద్ద డాక్టర్ వెన్నెల సన్మాన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెన్నెల మాట్లాడుతూ.. తన తండ్రి ప్రజా గాయకుడు గద్దర్ పేరు మీద రాష్ట్ర ప్రభుత్వం కళాకారులను ఆదరించడం, అవార్డులను ఇచ్చి సత్కరించేందుకు పూనుకోవడం సంతోషించదగ్గ విషయమన్నారు. గద్దర్ ఒక్కడికే కాకుండా యావత్ కళాకారులకు అందరికీ దక్కిన గౌరవంగా భావించాలన్నారు. కళాకారులను గౌరవించేందుకు ప్రభుత్వం కృషి చేయడం స్వాగతించదగ్గ విషయమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఇతర మంత్రులందరూ తెలంగాణ కోసం పాటుపడిన వారిని దగ్గరకు తీసి నూతన జీవితాన్ని ఇవ్వాలని ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారన్నారు. తెలంగాణలో సమసమాజ నిర్మాణమే లక్ష్యంగా ఒక ప్రణాళికాబద్ధంగా అడవులు వేస్తున్నారన్నారు. రాష్ట్ర సాంస్కృతిక శాఖ చైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టిన తాను గ్రామాల్లో తిరుగుతూ కళాకారులందరినీ చేరదీసి వారికి చేయూతని చ్చేందుకు తనవంతు ప్రయత్నం చేస్తానన్నారు. సాంస్కృతిక చైర్మెన్‌గా నియమితులైన తనను తెల్లాపూర్ కౌన్సిలర్ భరత్ ఆధ్వర్యంలో సన్మానించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కౌన్సిలర్ భరత్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో పైరవీలకు తావు లేకుండా పని చేసిన వారిని గుర్తింపు ఇచ్చి పదవులు కట్టబెడుతున్నారన్నారు. పల్లె పల్లెల్లో ప్రజలను చైతన్యపరిచేందుకు గద్దర్ చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదన్నారు. దేశంలో, రాష్ట్రంలో మార్పును సాంస్కృతిక విప్లవంతోనే సాధ్యమని గద్దర్ నమ్మేవారన్నారు. గద్దర్ కుటుంబాన్ని గౌరవిస్తూ ఆయన కుమార్తె డాక్టర్ వెన్నెలకు రాష్ట్ర ప్రభుత్వం సాంస్కృతిక శాఖ చైర్మన్ పదవి ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం తెల్లాపూర్‌లోని గద్దర్ విగ్రహం వద్ద సాంస్కృతిక చైర్మన్ వెన్నెలను భరత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గద్దర్ విగ్రహానికి వెన్నెల మరియు నాయకులు పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవీందర్, నాయకులు ప్రభాకర్ రెడ్డి, నరసింహ, అరుణ్ గౌడ్, శ్రీనివాస్, గద్దర్ గలం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించండి

పంచాయతీలో ఆందోళనకు దిగిన మహిళలు



నవతెలంగాణ-కోహెడ

మండలంలోని బస్వాపూర్ గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ శనివారం మహిళలు, గ్రామస్థులు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆందోళన చేశారు. మూడు నెలలుగా మంచినీటి సమస్యతో ఇబ్బందులను ఎదుర్కోంటున్నామని పట్టించుకునే వారేలేరని గ్రామపంచాయతీలో బైటయించి ఆందోళన వ్యక్తం చేశారు. తాగడానికి మంచి నీరు లేక నోరు ఎండిపోతున్నా పట్టించుకునే అధికారులు లేరని, అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదని, పలుమార్లు ఫోన్ చేసినప్పటికి స్పందించడం లేదన్నారు. నీరు ఎక్కడ ఉంటే అక్కడికి వెళ్లి తెక్చుకుంటున్నామని, మిషన్ భగీరథ నీరు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన అధికారులు తక్షణమే నీటి సరఫరా చేయాలని లేనట్లయితే మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని మహిళలు హెచ్చరించారు.

అనుమతులు లేకుండా క్లినిక్ నడిపితే చర్యలు తప్పవు

-జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆనంద్ డిప్యూటీ డీఎంహెచ్ఓ రేవతి



నవతెలంగాణ-మిరుదొడ్డి : అనుమతులు లేకుండా ఎవరైనా క్లినిక్లను ఏర్పాటు చేసి రోగుల ప్రాణాలతో చెలగాటమాడితే సహించేది లేదని జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆనంద్, డిప్యూటీ డీఎంహెచ్ఓ రేవతి హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న క్లినిక్లను పరిశీలించి, ల్యాబ్‌ను సీజ్ చేయడం జరిగిందన్నారు. మిరుదొడ్డి మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున్ క్లినిక్‌తో పాటు ల్యాబ్‌ను జిల్లా వైద్యాధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవల వరుస ఫిర్యాదుల మేరకు తనిఖీ చేయడం జరిగిందని జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆనంద్ వెల్లడించారు. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా కొనసాగుతున్న ల్యాబ్‌ను సీజ్ చేయడం జరిగిందన్నారు. క్వాలిఫికేషన్ లేనటువంటి వైద్యులు రోగులకు ఎట్టి పరిస్థితుల్లో వైద్య సేవలు అందించవద్దన్నారు. ప్రస్తుతం మల్లికార్జున క్లినిక్‌కు నోటీసులు అందించడం జరుగుతుందని తెలిపారు. నోటీసులకు సరైన సమాధానం ఇవ్వకపోతే క్లినిక్‌ను సైతం సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సమీనా, వైద్యాధికారులు రమేష్, సత్యనారాయణ పలువురు పాల్గొన్నారు.

నిలువు దోపిడీ.. ఆవేదనలో అన్నదాతలు

-ఏడీఏ దృష్టికి తీసుకెళ్లిన రైతులు

నవతెలంగాణ-మిరుదొడ్డి : పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో అధిక తూకం వేసి రైతులను నిలువు దోపిడి చేస్తున్నారని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు. మిరుదొడ్డి మండల కేంద్రంలోని పీఏసీఎస్‌లో నిబంధనలకు విరుద్ధంగా తూకం వేస్తున్నారని రైతులు ఆరోపించారు. అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని తెలిపారు. కొనుగోలు కేంద్రం పరిశీలనకు వచ్చిన ఏడీఏ దృష్టికి రైతులు సమస్యను తీసుకువచ్చారు. ఒక్కో బస్తా పై సుమారు కేజీ వరకు ధాన్యం అధిక తూకం వేస్తూ నిలువు దోపిడీ చేస్తున్నారని నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇష్టనుసారంగా వ్యవహరిస్తున్న పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులపై చర్యలు తీసుకోవడంతో పాటు రైతులకు న్యాయం చేయాలంటూ డిమాండ్ చేశారు.

సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-జహీరాబాద్ : జహీరాబాద్ పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీ గెస్ట్‌హౌస్‌లో జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మెన్ యన్.గిరిధర్ రెడ్డి , జహీరాబాద్ పార్లమెంట్ సీనియర్ నాయకులు డాక్టర్ సిద్ధం.ఉజ్వల్ రెడ్డిలు శనివాకం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు ఈ ప్రభుత్వం తక్షణ చర్యలను చేపడుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షులు నరసింహారెడ్డి, సీడీసీ చైర్మెన్ మహ్మద్ అబ్దుల్ ముబీన్, జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు పి.నర్సింహారెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కొల్లూరులో కార్డన్ సెర్చ్

నవతెలంగాణ-రామచంద్రాపురం

తెల్లాపూర్ మున్సిపాల్టీ కొల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని డబల్ బెడ్ రూమ్ ఫేస్-1 వద్ద మియాపూర్ ఏసీపీ నరసింహారావు ఆధ్వర్యంలో శనివారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. శాంతి భద్రతలు, అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా పోలీసులు ప్రజలకు అండగా ఉండేందుకు ఇలాంటి కార్డన్ సెర్చ్‌లు తరచూ ఈ ప్రాంతంలో చేపడతామని ఏసిపి తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే వారి సమాచారాన్ని పోలీసులకు అందించాలని ప్రజలకు పోలీసులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నలుగురు ఇన్‌స్పెక్టర్లు, పది మంది ఎస్ఐలు, 50 మంది పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. 19

వాహన తనిఖీ చేస్తుండగా దూసుకొచ్చిన బైక్

ఎస్ఐ, ఓ రిపోర్టకు గాయాలు

నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట జాతీయ రహదారి నిజంపూర్ రోడ్డు బైపాస్ వద్ద పోలీసులు శనివారం వాహన తనిఖీ చేస్తుండగా.. ఓ బైక్ అదుపు తప్పి దూసుకొచ్చింది. దాంతో స్థానిక ఎస్ఐతోపాటు, ఓ టీవీ రిపోర్టర్‌కు గాయాలయ్యాయి. ఆ ఇద్దరిని వెంటనే సంగారెడ్డిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. వాహన దారుడు మద్యం సేవించడం వల్లే ఈ ప్రమాదం జరిగిందా.. లేక తనిఖీలో పట్టుబడుతాననే భయంతో పైకి వచ్చాడా అనే విషయాలు తెలియాల్సి ఉంది.

గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి

నవతెలంగాణ-కంది

గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో బైక్‌పై వెళ్తున్న ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. రూరల్ ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం తెల్లారుజామున ముగ్గురు యువకులు బుల్లెట్ పై కంది నుంచి పోతిరెడ్డిపల్లి చౌరస్తాకు టీజీ హెటీఆర్ 5368 అనే నెంబర్ గల బుల్లెట్ బైక్‌పై వస్తున్నారు. ఈ క్రమంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో లింగం(25) అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మిగతా ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగా వారిని ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు రూరల్ పోలీసులు తెలిపారు.

న్యామతాబాద్‌లో పారిశుధ్య పనులు

నవతెలంగాణ-న్యాల్‌కల్



మండలంలోని న్యామతబాద్‌లో అధికారులు శనివారం పారిశుధ్య పనులు చేపట్టారు. 'న్యామతాబాద్‌లో పడకేసిన పారిశుధ్యం' అనే శీర్షికన నవతెలంగాణ దినపత్రికలో శనివారం ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. మండల అధికారుల ఆదేశాలతో గ్రామ పంచాయతీ సెక్రెటరీ తిరుపతి న్యామతాబాద్ గ్రామంలో అన్ని విధుల్లో పరిశీలించి.. మురికి కాలువలను శుభ్రం చేయించారు. బ్లీచింగ్ పౌడర్ చల్లారు. ఈ సందర్భంగా సెక్రటరీ మాట్లాడుతూ.. పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా చూస్తామన్నారు. ప్రజలకు వ్యాధులు ప్రబలకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామన్నారు.

చెత్తను వెంటనే తొలగించాలి

నవతెలంగాణ-అమీన్‌పూర్ : అమీన్‌పూర్ మున్సిపాల్టీ పరిధిలోని బీరంగూడ జయలక్ష్మీనగర్ హైటెన్షన్ విద్యుత్ తీగల వద్ద ప్రధాన రహదారిపై చెత్త పేరుకు పోయింది. రోజుల తరబడి చెత్తను తరలించకపోవడంతో దుర్వాసన వెదజల్లు తోందని, దోమలు విజృంభించడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. ఇది అమీన్‌పూర్ మున్సిపాలిటీ సిబ్బంది పని తనానికి నిదర్శనమని సీపీఐ(ఎం) నాయకులు నర్సింహారెడ్డి ఎద్దేవా చేశారు.ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు స్పందించి వెంటనే చెత్తను తొలగించాలని డిమాండ్ చేశారు.

ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమ పరిశీలన





సంగారెడ్డి, అందోల్ ఆర్డిఓ కార్యాలయాలు తనిఖీ చేసిన రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ-సంగారెడ్డి, జోగిపేట

జిల్లాలో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ నమోదు క్యాంపెనింగ్‌ల పరిశీలనలో భాగంగా జిల్లాలోని సంగారెడ్డి, ఆందోల్ నియోజకవర్గాల్లో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి, ఆందోల్ ఆర్డీవో కార్యాలయాలను సందర్శించారు. సంగారెడ్డి తార డిగ్రీ కళాశాలలో అలాగే జోగిపేటలో చేపట్టిన నూతన ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక బీఎల్ఓలతో మాట్లాడుతూ.. ఫారం 6, 7, 8 ఆన్లైన్, సాధారణ దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంగారెడ్డిలోని స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచిన ఈవీఎంలను పరిశీలించారు. సంగారెడ్డి సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో సమావేశం అయ్యారు. జిల్లాలో ఎస్ఎస్ఆర్ 2025 ఓటరు నమోదు వివరాలు, ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు వివరాలు తదితర అంశాలను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎన్నికల ప్రధాన అధికారికి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు జిల్లాలోని ఆర్డీవోలు పాల్గొన్నారు.

ఫలించని అధికారుల బుజ్జగింపులు

సమస్య పరిష్కారం అయ్యే వరకు సమ్మె విరమించేది లేదు

స్పష్టం చేసిన మిషన్ భగీరథ కార్మికులు



నవతెలంగాణ-న్యాల్‌కల్

గత ఏడు నెలలుగా వేతనాలు రాకపోవడంతో రాఘవాపూర్ ఫిల్టర బెడ్ వద్ద కొన్ని రోజులుగా మిషన్ భగీరథ కార్మికులు సమ్మె చేస్తున్న విషయం విధితమే. 23 మంది కార్మికులకు నెలల తరబడి వేతనాలు వేయకపోవడంతో.. తాత్కాలిక సమ్మెను కార్మికులు చేపట్టారు. దాంతో ఝరాసంఘం, న్యాల్‌కల్ మండలాల్లోని సుమారు 74 గ్రామాలకు మిషన్ భగీరథ మంచి నీటి సరఫరా నిలిచింది. ప్రజలకు తాగునీటి కష్టాలు పడుతున్నారు. ఈ విషయం తెల్సుకున్న జిల్లా మిషన్ భగీరథ ఎస్ఈ రఘువీర్, ఈఈ విజయ లక్ష్మి శనివారం రోజున రాఘవపూర్ ఫిల్టర్ బెడ్ వద్దకు చేరుకు న్నారు. వారితో చర్చలు జరిపి వారం రోజుల్లోగా జీతాలు చెల్లిస్తామని సర్ది చెప్పే ప్రయత్న చేశారు. అయితే జీతాలు చెల్లించే వరకు విధుల్లో చేరేది లేదని కార్మికులు స్పషం చేశారు. ఏడు నెలలుగా వేతనాలు ఎందుకు ఇవ్వడం లేదని వాగ్వివాదానికి దిగారు. దాంతో ఉన్నతాధికారులు వెనకకు తిరిగి వెళ్ళిపోయారు. ఈ కార్యక్రమంలో కార్మికులు రాము, శ్రీపాల్ రెడ్డి, గోపాల్ రెడ్డి, మల్లన్న, కృష్ణ, రాకేష్, హరికృష్ణ ఉన్నారు.

అమాయక గిరిజన రైతులను బలి చేయొద్దు



నవతెలంగాణ-కొండాపూర్

కాంగ్రెస్ నాయకులు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం ఫార్మా పేరుతో అమాయక గిరిజన రైతులను బలి చేయొద్దని తెలంగాణ గిరిజన సంక్షేమ సంఘం సంగారెడ్డి జిల్లా నాయకులు వినోద్ నాయక్ అన్నారు. లగచెర్ల బాధితులతో సంగారెడ్డి జైల్లో శనివారం మూలాఖత్ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బొంరాస్‌పేట్ మండలంలోని లగచర్ల, కుంట తండా, పులిచెర్లతాండా, రోటితాండా బండ వాసులను, అమాయ కమైన గిరిజనులను పోలీసులు నిర్బంధించడం సరికాదన్నారు. రెక్కాడితే డొక్కాడని అమాయక గిరిజన రైతులు సాగు చేసుకుంటున్న భూములను ఫార్మా పేరుతో స్వాధీనం చేసుకుంటే వారి పరిస్థితి ఏమిటి అని ప్రశ్నించారు. లగచర్ల ఘటనపై రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు పూర్తి నివేదిక అందజేయాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం చేయాలన్నారు. లేని పక్షంలో పక్షాన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నరసింహ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థుల ఉత్తమ ప్రతిభ

బాలల వైజ్ఞానిక ప్రదర్శనలో రాష్ట్రస్థాయికి ఎంపిక విద్యార్థులను అభినందించిన స్కూల్ యాజమాన్యం



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

జిల్లా స్థాయి వైజ్ఞానిక బాలల ప్రదర్శన పోటీలను తెలంగాణ ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డిలోని సెయింట్ ఆంటోనీ హై స్కూల్‌లో ఈనెల 21 నుంచి 23 వరకు నిర్వహించారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు చెందిన నలుగురు విద్యార్థుల్లో పాల్గొనగా.. వారిలో గౌతం, గౌతం కృష్ణ ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ వ్యవస్థాపకులు, డైరెక్టర్ సతీష్ కుమార్, సహ వ్యవస్థాపకులు స్మిత భోగరాజు, ప్రిన్సిపాల్ ఎస్ఎస్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ నాగమణి విద్యార్థులకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన కారు

ఒకరి మృతి.. మరొకరి పరిస్థితి విషమం

నవతెలంగాణ-అమీన్‌పూర్



అతివేగంగా కారు నడిపి ఓ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన ఘటనలో ఒకరు మృతిచెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కూకట్‌పల్లి ప్రగతినగర్‌కు చెందిన వీర్ల బాలమహేంద్ర(19) బీటెక్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. తన స్నేహితుడైన కృష్ణాజిల్లా పమిడిముక్కల మండలం మేడూరు గ్రామానికి చెందిన సృజన్‌కుమార్‌తో కలిసి టీఎస్15ఎఫ్ఎం8277 నంబరు గల ద్విచక్ర వాహనంపై పటాన్‌చెరు నుంచి గండి మైసమ్మ వైపునకు కాలేజీకి వెళు తున్నారు. ఈ క్రమంలో మార్గమ ధ్యమైన అమీన్‌పూర్ మండలం సుల్తాన్‌పూర్ గ్రామ శివారులోని ఓఆర్ఆర్ ఎగ్జిట్ నంబర్ 4 వద్దకు రాగానే ఓఆర్ఆర్ సర్వీసు రోడ్డులో బొల్లారం వైపు నుంచి వస్తున్న కారు(టీఎస్ 07 ఈఈ 8459) అతివేగంగా వచ్చి బాలమహేంద్ర, సృజన్‌కుమార్ ప్రయాణిస్తున్న బైక్‌ను బలంగా ఢీకొట్టింది. దీంతో వారికి తీవ్ర గాయాలు కాగా.. 108 అంబులెన్సు వాహనంలో పటాన్‌చెరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో అక్కడి నుంచి మదీనాగూడలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ బాలమహేంద్ర శనివారం మధ్యాహ్నం 12.27 గంటల సమయంలో మరణించాడు. తీవ్రంగా గాయపడిన సృజన్ కుమార్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. మృతుడి పెద్దనాన్న వీర్ల మల్లికార్జునరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని అమీన్‌పూర్ ఇన్‌స్పెక్టర్ సదా నాగరాజు తెలిపారు.

ఆరోపణలు అవాస్తవం..

అక్రమ నిర్మాణాలను సెప్టెంబరులోనే కూల్చేశాం

అమీన్‌పూర్ తహసీల్దార్ రాధ



నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్‌పూర్ మండలం సుల్తాన్‌పూర్‌లోని సర్వే నంబరు 30లో 384 ఎకరాలకు సంబంధించి కబ్జాదారులకు సహకరిస్తున్నారంటూ అవాస్తవాలు ప్రచురించడం తగదని తహసీల్దార్ రాధ తెలిపారు. శనివారం అమీన్‌పూర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. అమీన్‌పూర్ ప్రజలకు రెవెన్యూ శాఖపై అపార విశ్వసనీయత ఉందన్నారు. సర్వే నంబరు 30లో మొత్తం 722 ఎకరాల ల్యాండ్ ఉందని.. అందులో 242 ఎకరాలకు నిజమైన రైతులకు గతంలో ఓఆర్సీ వచ్చిందన్నారు. మిగిలిన 384 ఎకరాలకు సంబంధించి ఇనాం దారులు, ప్రభుత్వానికి మధ్య కోర్టులో వివాదం నడుస్తోందన్నారు. అయితే అక్కడ గతంలోనే అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయనే విషయం తెలుసుకుని క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించామన్నారు. అక్కడ చేస్తున్న జేసీబీ పనులను నిలిపివేసి పంపించి వేశామన్నారు. మరోసారి సైతం సెప్టెంబరు 21, 2024లోనే రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నేతృత్వంలో చిన్నచిన్నగా చేసిన నిర్మాణాలను నేలమట్టం చేశామని వివరించారు. ఇటీవల మళ్లీ ఇల్లీగల్ లేఔట్ వేస్తున్నారని తెలిసి నవంబరు 16, 2024న అమీన్‌పూర్ ఎస్‌హెచ్‌ఓకు సైతం ఫిర్యాదు చేశామని తహసీల్దార్ రాధ వెల్లడించారు. అయితే వాస్తవాలు తెలుసుకోకుండా.. కనీసం వివరణ అడగకుండా కబ్జాదారులకు తహసీల్దార్, కలెక్టర్ సహకరిస్తున్నారంటూ కథనాలు రాయడం బాధకర మన్నారు. మీడియా అంటే ప్రజలు, ప్రభుత్వానికి వారధిగా నిలవాలని, వాస్తవాలను ప్రచురించాలని కోరారు. మరోవైపు సుల్తాన్‌పూర్ సర్వే నంబరు 30లో మహ్మద్ సోహైల్ అనే వ్యక్తి ఇల్లీగల్ లేఔట్ చేస్తున్నట్టు స్థానిక సమాచారం తెలిసిందని, అక్కడ మసీదును సైతం ఇటీవల నిర్మించారని తెలిసినట్టు చెప్పారు. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయిలో విచారణ చేసి పోలీసు శాఖ సహకారంతో చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ రాధ వివరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలను సందర్శించిన అధికారులు



నవతెలంగాణ-మనూర్

నాగలిగిద్ద మండలం కారసగుత్తిలోని గురుకుల పాఠశాలను మండల ప్రత్యేక అధికారి బలరాం, ఎంపీడీఓ మహేష్‌రావులు శనివారం సందర్శించారు. అక్కడి సమస్యల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

త్వరలోనే కుటుంబ సర్వే పూర్తి..

సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ఇప్పటి వరకు 98శాతం పూర్తి అయిందని ఎంపీడీఓ మహేష్ రావ్ తెలిపారు. ఇంటికి తాళం వేసి అందుబాటులో లేని వారి వివరాలు మాత్రమే ఇప్పటివరకు నమోదు కాలేదన్నారు. వారి సర్వే వివరాలు నాల్గు నెలల తరువాత నమోదు చేస్తామన్నారు. సర్వే వివరాలు కంప్యూటర్ ద్వారా ఆన్‌లైన్‌లో పొందుపరుస్తున్నట్టు చెప్పారు.

ఇంటింటికి విరాళాల సేకరణ కార్యక్రమం ప్రారంభం



నవతెలంగాణ-జహీరాబాద్

ప్రజా పోరాటాల సారధి సిపిఎం రాష్ట్ర నాలుగో మహాసభలు జనవరి 25 నుంచి 28 వరకు సంగారెడ్డిలో జరుగనున్న సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభల సందర్భంగా జహీరాబాద్ పట్టణంలో శనివారం ఇంటింటికి సీపీఐ(ఎం) పేరుతో విరాళాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యుడు ఎస్.మహిపాల్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సీపీఐ(ఎం).. ఈ మూడేండ్లలో నిర్వహించిన పోరాటాలు, ఉద్యమాలను సమీక్షించి భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించేందుకు సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలు జరుగుతాయన్నారు. ఈ మహాసభలు సంగారెడ్డి జిల్లాలో మొదటిసారిగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ సభకు కేరళ ముఖ్యమంత్రి పినరయి విజన్, రాష్ట్ర నలుమూలల నుంచి ప్రతినిధులు హాజరవుతా రన్నారు. మహాసభల జయప్రదనికి ప్రజానీకం విరివిగా విరాళాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సలీమొద్దిన్ , ముత్తబీర్, దుర్గాప్రసాద్, నరేష్ మల్లేశ్, మహేశ్వర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

దేశంలో నేటికీ క్షేత్రస్థాయిలో గ్రామీణ వాతావరణమే



నవతెలంగాణ-పటాన్‌చెరు

దేశంలో నేటికీ క్షేత్రస్థాయిలో 70శాతం గ్రామీణ వాతావరణమే కనిపిస్తున్నదని గ్రామీణ ప్రాంతాల పురోగతి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం సంకల్పించిందని కేంద్ర సర్వీసెస్ బృందం ప్రతినిధి వసంత్ కుమార్ అన్నారు. అఖిలభారత సర్వీసెస్ ఐదుగురు సభ్యుల బృందం శిక్షణ కార్యక్రమంలో భాగంగా మండలంలోని నందిగామ గ్రామంలో ఐదు రోజులపాటు పర్యటించనున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని హెల్త్, అంగన్వాడి ఐసిడిఎస్. ఆశ, డ్వాక్రా మహిళలతో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శిక్షణలో భాగంగా గ్రామీణ ప్రాంతాల ప్రజల యొక్క జీవన విధానం తెలుసుకునే విధంగా కేంద్ర ప్రభుత్వం సంగారెడ్డి జిల్లాలో నందిగామ, కొడకంచి, శివంపేట్, మల్లేపల్లి, వెల్టూర్ గ్రామాలలో 6 బృందాలు ఐదు రోజులపాటు గ్రామాలలో రెండ్రోజులు మున్సిపాలిటీలలో పర్యటిస్తున్నట్లు చెప్పారు. గ్రామస్థాయిలో ప్రభుత్వం అందించే అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరుతెన్నులను తెలుసుకోనున్నట్టు తెలిపారు. గ్రామీణ ప్రజలతో మమేకమవుతూ ప్రభుత్వ పథకాలను పరిశీలించినట్లు చెప్పారు. ఈ సమావేశంలో బృందం చేతన్ కుమార్ బీవీ. స్వాతి సందీప్, పల్వే వికాస్ బాల సాహెబ్, స్వాతి గుప్తా,యాదగిరి. ఎంపీ ఓ హరిశంకర్, ఏపీడీ డీఆర్‌డీఏ రాజు, మాజీ సర్పంచ్ ఉమావతి గోపాల్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సంగారెడ్డి
2
ఆదివారం | 24 నవంబర్ 2024 | www.navatelangana.com

కేతకిని సందర్శించిన అడిషనల్ కలెక్టర్



నవతెలంగాణ-ఝరాసంగం

జిల్లాలోనే ప్రఖ్యాతిగాంచిన ప్రత్యేక పుణ్యక్షేత్రమైన శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ ఆర్‌డి మాధురి కుటుంబ సమేతంగా శనివారం సందర్శించారు. ముందుగా ఆలయ అర్చకులు, అధికారులు మంగళ వాయిద్యాల మధ్య పూర్ణకుంభంతో వారికి స్వాగతం పలికారు. ఆలయ ప్రాంగణంలోని అమృతగుండంలో పాదాచరణ చేసి గర్భగుడిలోని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అధికారులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆమె వెంట తహసీల్దార్ తిరుమల్ రావు, ఆర్ రామారావులు ఉన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు



నవతెలంగాణ-రాయికోడ్

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని జహీరాబాద్ డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి హెచ్చరించారు. మండల కేంద్రమైన రాయికోడ్‌లోని పోలీస్ స్టేషన్‌ను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పెండింగ్ రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నేరాలకు పాల్పడితే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవన్నారు. గంజాయి, గుట్కా మత్తు పదార్థాలను సరఫరా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ హనుమంతు, స్థానిక ఎస్ఐ నారాయణ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విఠల్ మృతి బాధాకరం



నవతెలంగాణ-జహీరాబాద్

మంచి మనస్తత్వం ఉన్న సీనియర్ నాయకుడు విఠల్ మృతి చాలా బాధాకరమని ఎమ్మెల్యే మాణిక్‌రావు, డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్ అన్నారు. ఝరాసంగం మండలం కాకేర్వాడ మాజీ సర్పంచ్ జగదీశ్వర్ సోదరుడు, సీనియర్ నాయకుడు విఠల్ మృతి చెందిన విషయం తెలుసుకొని.. మృతుని నివాసానికి వెళ్లి పార్థివదేహానికి వారు నివాళ్లర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారితోపాటు టీఎస్ఐడీసీ మాజీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్, వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ ఝరాసంఘం మండలాధ్యక్షులు హనుమంతరావు, మాజీ సర్పంచ్ బాబు మియా, గోపాల్ రెడ్డి, సంజు కుమార్, శ్రీకాంత్ ఉన్నారు.

వివాహా వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు



నవతెలంగాణ-జహీరాబాద్

ఝరాసంఘం మండలం ఎల్గోయి గ్రామానికి చెందిన సీడీసీ మాజీ చైర్మెన్ ఉమాకాంత్ పాటిల్ సోదరుడు మల్లికార్జున్ పాటిల్ కుమారుడి వివాహ వేడుక జహీరాబాద్ పట్టణంలోని పీవీఆర్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో శనివారం జరిగింది. ఈ వివాహ వేడుకలో సెట్విన్ చైర్మెన్ గిరిధర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పార్ల మెంట్ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ ఉజ్వల్‌రెడ్డి, టీఎస్ ఐడీసీ మాజీ చైర్మెన్ మహ మ్మద్ తన్వీర్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ వై.నరోత్తం పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకల్లో మాజీ సర్పంచ్‌లు సిద్దన్న పాటిల్, శంకర్, పర్వేజ్ పటేల్,చంద్రశేఖర్ రెడ్డి,శివరాజ్ పాటిల్, నర్సింలు, కేతకి దేవస్థానం మాజీ చెర్మెన్ హన్మన్న పాటిల్,నర్సింలు, జైపాల్, రాములు, నబిసాబ్,దిలీప్ పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించిన ఐసీడీఎస్ పీడీ



నవతెలంగాణ-జోగిపేట

అందోల్ మున్సిపల్ పరిధిలోని 2,3,11,16 అంగన్వాడి కేంద్రాలను జిల్లా ఐసీడీఎస్ పీడీ లలిత కుమారి శనివారం తనిఖీ చేశారు. ప్రీస్కూల్ యాక్టివిటీస్‌లను పర్యవేక్షించారు. చిన్నారులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రాల్లో అందుతున్న సేవలపై ఆరా తీసి.. రికార్డులను పరిశీలించారు. ఆమె వెంట సీడీపీఓ ప్రియాంక, సూపర్వైజర్ రాజేశ్వరి, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

నూతన సీఐని సన్మానించిన గుండ్ల మహేందర్‌రెడ్డి



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం పోలీస్ స్టేషన్‌లో సీఐగా బాధ్యతలు చేపట్టిన రవీందర్ రెడ్డిని కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి.. ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పారిశ్రామిక వాడలో శాంతిభద్రతల స్థాపనకు తమ వంతు సహకారాన్ని అందిస్తామన్నారు. అనంతరం బదిలీపై ఐజిపి కార్యాలయానికి వెళ్లిన సీఐ గంగాధర్ మున్సిపాలిటీ పరిధిలో శాంతి భద్రతల స్థాపనకు చేసిన కృషిని అభినందించారు. బాధ్యతగా విధులు నిర్వహించడమే కాకుండా మానవీయ కోణంలో స్పందించి అండగా నిలబడ్డారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో పాటు, బాధితుల పక్షాన నిలబడిన అధికారిగా పేరు తెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో రూపేష్, సందీప్ రెడ్డి, జాకిర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రేజింతల్ పాఠశాలలో నో బ్యాగ్ డే



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని రేజింతల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నో బ్యాగ్ డే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం సఫియా సుల్తానా మాట్లాడుతూ.. విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలతో ఆసక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సృజనాత్మకత, గ్లాస్‌మోటార్ స్కిల్స్, విద్యాబోధన పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతీ శనివారం ఈ కార్యక్రమం నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో మానసిక ఉల్లాసం లభిస్తుందని హెచ్‌ఎం అన్నారు.



రేపు రవీంద్రభారతిలో బీసీల సమరభేరీ

నవతెలంగాణ-కొండాపూర్

కేంద్ర ప్రభుత్వం వెంటనే జనగణన, కులగణన చేపట్టాలని.. పార్లమెంట్‌లో బీ.సీ బిల్లు పెట్టి చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ రేపు(సోమవారం) రవీంద్రభారతి వేదికగా బీసీల సమరభేరి నిర్వహిస్తున్నట్టు బీ.సీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణ మూర్తి తెలిపారు. బీ.సీ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య అధ్యక్షతన ఈ కార్యక్రమం జరుగుతున్నదన్నారు. కాబట్టి సదస్సుకి బీ.సీ యువత అధిక సంఖ్యలో తరలి రావాలని కృష్ణమూర్తి పిలుపునిచ్చారు..

సత్య సాయిబాబా జయంతి వేడుకలు



నవతెలంగాణ-చౌటకూర్

మండలంలోని గొల్లకురుమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ సత్య సాయి బాబా 99 జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. వెండికోల్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పండ్లు, గ్రామంలో దుప్పట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గొల్ల సంఘం నాయకులు గొల్ల మల్లేశం, మహేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి జగన్‌రెడ్డి ఆర్థిక సాయం



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని ఇమామ్ నగర్‌కు చెందిన బీజేపీ కార్యకర్త ఆది కుమార్ గుండెపోటుతో మరణించాడు. బీజేపీ మండలాధ్యక్షులు సోలక్పల్లి కొత్తకాపు జగన్‌రెడ్డి శనివారం మృతుని కుటుంబానికి రూ.5000 ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నేత సిహెచ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సింహ గర్జన పోస్టర్ విడుదల



నవతెలంగాణ-కోహిర్

డిసెంబర్ 1న నిర్వహించ తలపెట్టిన ఛలో హైదరాబాద్ మాలల సింహగర్జన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని స్థానిక అంబేద్కర్ విగ్రహం దగ్గర శనివారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ప్రతీ ఒక్కరు ఈ సభకు రావాలని పలువురు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహాలమానాడు జిల్లా అధ్యక్షులు ఆకాష్, జహీరాబాద్ డివిజన్ అధ్యక్షులు దిలీప్ కుమార్, ధనరాజ్, మండలాధ్యక్షులు జైపాల్, సమతా సైనిక్ దళ్ డివిజన్ ఉపాధ్యక్షులు తుల్జారాం, మండల అధ్యక్షులు శ్రీకాంత్, కిరణ్ కుమార్, శ్రీధర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కుప్పానగర్ జెడ్పీ పాఠశాలలో కార్తీక శోభ



నవతెలంగాణ-ఝరాసంగం

మండల పరిధిలోని కుప్పానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కార్తీక మాసం సందర్భంగా శనివారం సందడి నెలకొంది. పాఠశాల ప్రాంగణంలో రంగురంగుల పూలతో అలంకరించిన ముగ్గుల్లో విద్యార్థులు దీపాలను అమర్చి వెలిగించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, ఉపాధ్యాయులు లక్ష్మీ,కవిత,వెంకట్ రెడ్డి, ఇమాయినిల్,ఉత్తం కౌర్, కరుణ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

చివరి దశకు ధాన్యం కొనుగోళ్లు

- జిల్లాలో ఇప్పటివరకు 1.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ
- రైతుల ఖాతాల్లో సుమారు రూ.160 కోట్లు జమ
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలో ధాన్యం కొనుగోలు చివరి దశకు చేరుకున్నదని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. జిల్లాలోని పౌర సరఫరాల శాఖ అధికారులు, మార్కెటింగ్ శాఖ అధికా రులు, ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలతో ధాన్యం కొనుగోళ్లు, సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలపై కలెక్టరేట్లో శనివారం జరిగిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లా డారు. జిల్లాలోని వివిధ మండలాల్లో ఏర్పాటు చేసిన కొను గోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 1,10,000 మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేసినట్టు చెప్పారు. రైతులు ఖాతాలో సుమారు రూ.160 కోట్లు జమ కూడా చేశామన్నా రు. సన్న రకం ధాన్యానికి వేరుగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 3.48 లక్షల హెక్టార్లలో పత్తి పంట పండిందన్నారు. దాదా పు 11.50 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి వచ్చే అవకా శం వుందన్నారు. అయితే ఇప్పటివరకు 1.5 లక్షల మెట్రిక్ టన్నుల పత్తిని కొనుగోలు చేసినట్టు చెప్పారు. జిల్లాలో 22 జిన్నింగ్ మిల్లులు ఉన్నాయని.. పత్తి రైతులకు నష్టం లేకుండా ఎప్పటికప్పుడు మిల్లులను తనిఖీలు చేయాలని అధికారులకు సూచించారు. రైతులకు పేమెంట్స్ ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఇతర జిల్లాల్లో వసతి గృహాల్లో, పాఠశాలల్లో ఫుడ్‌పాయిజన్ జరుగుతున్న విషయా లను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక అధికారులు, ఆర్డీవోలు తహసీల్దార్ ఎంపీడీవోలు విధిగా సంక్షేమ వసతిగృహాలు, పాఠశాలలను ఆకస్మిక తనిఖీలు చేయాలని ఆదేశించారు . ప్రభుత్వం ఇటీవలే డైట్ చార్జెస్ పెంచినట్టు గుర్తు చేశారు. నాణ్యమైన భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన సమయంలో తనిఖీలు నిర్వ హించి, విద్యార్థులతో కలిసి భోజనం చేయాలన్నారు. పాఠ శాలలో, వసతి గృహాల్లో ఎక్కడ వంట చేస్తున్నారు.. వంట గది స్థితి ఎలా ఉంది, వంట సరుకులు, బియ్యం ఎలా భద్ర పరుస్తున్నారు వంటి వాటిపై ప్రత్యేక తనిఖీలు చేయా లన్నారు. వండిన భోజనం ఎలా ఉంది, నీళ్ల సాంబారు, కూరగాయలు లేని కూరలు వండితే చర్యలు తీసుకోవా లన్నారు. పాఠశాల వసతి గృహాల్లో టాయిలెట్స్ పరిస్థితిపై అధ్యయనం చేయాలన్నారు. పాఠశాలన్నిటికీ మిషన్ భగీరథ నీళ్ల సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైయినీ కలెక్టర్ మనోజ్ డీఆర్‌ఓ పద్మజా రాణి , జిల్లా వ్యవసాయాధికారి శివకుమార్, డీఎం డీసీఎస్, కొండలరావు, పౌరసరఫరాలశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, అదనపు పీడీ డీఆర్‌డీఏ జంగారెడ్డి, ఆర్డీవోలు, తహసీల్దార్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ..

నవతెలంగాణ-సంగారెడ్డి

కొండాపూర్ మండలం, సంగారెడ్డి పట్టణం, మండలానికి చెందిన లబ్దిదారులకు స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం అందజేశారు. 53 మంది లబ్దిదారలకు విలువ రూ.1768500 చెక్కుల పంపిణీ చేశారు. చొరవ తీసుకుని సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు చేయించడంపై లబ్ధిదారులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కసాల బుచ్చిరెడ్డి, జైపాల్ రెడ్డి, విజేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు విఠల్, పాండు, చక్రపాణి, నర్సింలు, జీవ శ్రీనివాస్, గోవర్ధన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, లబ్దిదారులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయనిధి ఓ వరం



నవతెలంగాణ-జహీరాబాద్

ఆపదలో ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఓ వరం లాగా ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. జహీరాబాద్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 10 మంది లబ్దిదారులకు రూ.3,90 లక్షల చెక్కులను డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు తట్టు నారాయణతో కలిసి శనివారం పంపిణీ చేశారు. తుంకుంట గ్రామానికి చెందిన ప్రేమలకి రూ.60,000, మల్చెల్మ గ్రామానికి చెందిన ఇస్మాయిల్‌కి రూ.24,000, బర్దిపాడ్ గ్రామానికి చెందిన అశోక్‌కి రూ.18,000, కాశింపూర్ గ్రామానికి చెందిన సువర్ణకి రూ.25,500, దిడిగి గ్రామానికి చెందిన రాజ రత్నంకి రూ.60,000, హెూతి బి గ్రామానికి చెందిన పద్మమ్మకి రూ.60,000, సత్వార్ గ్రామానికి చెందిన అస్మా బేగంకి రూ.13,000, ఆనేగుంట గ్రామానికి చెందిన ఎర్ర గొల్ల తుల్జమ్మకి రూ.39,000, ఆనేగుంట గ్రామానికి చెందిన పిట్టల మన్నెమ్మకి రూ.13,000, సత్వార్ గ్రామానికి చెందిన మొహమ్మద్ అలికి రూ.23,500 సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షులు యాకూబ్, బిసి సెల్ అధ్యక్షులు అమిత్ కుమార్, ఎస్టీ సెల్ అధ్యక్షులు హిరు రాథోడ్, సోషల్ మీడియా కన్వీనర్ విజయ్ రాథోడ్ ,మాజి సర్పంచ్ అబ్రహాం మాజీ ఎంపీటీసీ ప్రేమ్, గ్రామ పార్టీ అధ్యక్షులు జగన్నాథం,సయీద్, పెంటారెడ్డి పాల్గొన్నారు.

చేప పిల్లల పంపిణీలో జాప్యం



నవతెలంగాణ-సదాశివపేట

చేప పిల్లల పంపిణీలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం జాప్యం చేసిందని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. సదాశివపేట మున్సిపల్ పరిధిలోని ఉభ చెరువులో చేప పిల్లలను మత్స్యశాఖ అధికారులతో కలిసి శనివారం వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జూన్, జూలై నెలలోనే చేప పిల్లలను పంపిణీ చేసి ఉంటే ఇప్పటివరకు వాటి ఎదుగుదల ఉండేదన్నారు. చెరువులపై ఆధారపడి జీవనోపాధి పొందుతున్న మత్స్యకారులకు అన్ని రకాల చేపలను సకాలంలో అందించాలన్నారు. ప్రభుత్వం చేప పిల్లల పంపిణీ విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నదని.. 50శాతం చేప పిల్లలను పంపిణీ చేయడం ద్వారా మత్స్యకారుల కుటుంబాలు ఆర్థికంగా దెబ్బతింటాయన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 100శాతం చేప పిల్లలను పంపిణీ చేశామన్నారు. మత్స్యకారుల కుటుంబాలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం 100శాతం చేప పిల్లలను పంపిణీ చేసి మత్స్య కారుల కుంటుంబలను ఆదుకోవాలన్నారు. అనంతరం మత్స్యశాఖ అధికారి జిల్లా నరసింహారావు మాట్లాడుతూ.. ఫిషరీస్ డెవలప్మెంట్ స్కీం ద్వారా 100శాతం సబ్సిడీతో సదాశివపేట ఉభ చెరువులో 28 వేల చేప పిల్లలను వదిలినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ చింతాగోపాల్, మత్స్యకార సంఘం అధ్యక్షుడు చాపల హనుమంతు, మున్సిపల్ కౌన్సిలర్‌లు ఇంద్ర మోహన్‌గౌడ్, శివ, శ్రీనివాస్, నాయకులు శివరాజ్ పాటిల్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ప్రాణవాయువు నల్లవాగు ప్రాజెక్ట్



నవతెలంగాణ-కల్హేర్

యాసంగి పంటలకు చివరి ఆయకట్టు వరకు నల్లవాగు ప్రాజెక్టు నుండి నీళ్లు అందించాలని.. ఇక్కడి రైతులకు నల్లవాగు ప్రాజెక్ట్ ఓ ప్రాణవాయువు లాంటిదని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి అన్నారు. ఆయన స్వగ్రామమైన ఖానాపూర్‌లో నల్ల వాగు ప్రాజెక్టుపై రైతులతో కలిసి శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు యాసంగిలో 6200 ఎకరాల్లో పంట సాగు చేస్తారని.. చివరి ఆయకట్టు వరకు ప్రాజెక్టు నుంచి నీళ్లను అందించాలన్నారు. ప్రాజెక్టులో నీళ్లు ఉన్నప్పటికీ.. ప్రస్తుత నారాయణఖేడ్ ఎమ్మెల్యే కేవలం 4000 ఎకరాలకే నీళ్లను అందిస్తామనడం ఎంతవరకు సమంజసమన్నారు. గతంలో కూడా 50ఏండ్లుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం.. ఏనాడు కూడా రైతుల బాధలను పట్టించుకోలేదన్నారు. ఒక్క ఏడాది కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చివరి ఆయకట్టు వరకు నీళ్లను అందించలేదని.. ప్రాజెక్టు మరమ్మత్తుల పేరుతో డబ్బులు దండుకున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తాను ఎమ్మెల్యేగా ఉండి ప్రతీయేడు నల్లవాగు ఆయకట్టు కింద రెండు పంటలకు చివరి ఆయకట్టు వరకు నీళ్లను అందించినట్టు చెప్పారు. ఇప్పటికైనా ప్రాజెక్టు నుంచి చివరి ఆయకట్టు వరకు నీళ్లను అందించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షులు రామ్‌సింగ్, తాజా మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి, తాజా మాజీ జిల్లా కో ఆప్షన్ సభ్యులు, తాజా మాజీ మండల కోఆప్షన్ సభ్యులు గని, సివిల్ కాంట్రాక్టర్ ప్రశాంత్ సాగర్ ,మోహన్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

మార్షల్‌ఆర్ట్స్‌లో అమ్మాయిలు ప్రతిభ చూపడం గొప్ప విషయం



నవతెలంగాణ-హత్నూర

మార్షల్ ఆర్ట్స్ ఉష్ణ వంటి ఆత్మ రక్షణ విద్యా పోటీల్లో అమ్మాయిలు పాల్గొని రాష్ట్రస్థాయిలో గెలుపొందడంతో పాటు జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించడం గొప్ప విషయమని, ఇలాంటి విజయాలు సాధిస్తూ అమ్మాయిలు ముందుకు రావాలని స్థానిక ఎమ్మెల్యే సునీతరెడ్డి అన్నారు. మండలంలోని సిరిపుర గ్రామానికి చెందిన కాలే నాగేశ్వరి ఇటీవల హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి మార్షల్ ఆర్ట్స్ ఉష్ణ పోటీల్లో పాల్గొని బంగారు పతకం సాధించింది. దాంతో పంజాబ్‌లో డిసెంబర్ ఒకటి నుంచి ఆరవ తేదీ వరకు జరిగే జాతీయస్థాయి పోటీలకు ఆమె అర్హత సాధించింది. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే సునీత రెడ్డి శనివారం నాగేశ్వరిని సన్మానించి జాతీయ స్థాయి పోటీలకు వెళ్లేందుకు ఆర్థికంగా సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిరిపురం గ్రామ మాజీ సర్పంచ్ మచ్చ నరేందర్, వారియర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ పోచయ్య, వీరేశం తదితరులు ఉన్నారు.

రోడ్డుపై మట్టి కుప్పలు.. రాకపోకలకు తిప్పలు

- రోజులు గడుస్తున్నా పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని మల్కాపూర్ రాజంపేట రోడ్డు ఇందిరా కాలనీ వద్ద రోడ్డుకు ఇరువైపులా గుంతలు పుడ్చడానికి మట్టి వేసి రోజులు గడుస్తున్నది. దాంతో ఆ రోడ్డు గుండా రాకపోకలు సాగించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడు. రోడ్డుపై మట్టి పోసి.. రోజుల గడుస్తున్నా దానిని పూడ్చకపోవడంతో స్థానికులు నానా అవస్థలు పడుతున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే గానీ.. మట్టిని తొలగించరా? అని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రాజంపేట రోడ్డుపై వేసిన మట్టిని రోడ్డుకు ఇరువైపులా పూడ్చేలా సంబంధిత అధికారులకు ఆదేశించాలని కోరుతున్నారు.

వరి సాగులో నారుమడి కీలకం



నవతెలంగాణ-కొండాపూర్

వరి సాగులో నారుమడి అత్యంత కీలకమని మండల వ్యవసాయ అధికారి గణేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం యాసంగికి సంబంధించి వరినాట్లు వేసేందుకు రైతులు నారు మడులను సిద్ధం చేస్తున్నారని.. ఇప్పటికే మడుల్లో నారు పోసేందుకు చర్యలు కూడా చేపట్టారన్నారు. అయితే ఈ సీజన్‌లో వరిని సాగుచేస్తున్న రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రస్తుతం చలి ప్రభావం వల్ల నారుమడుల్లో నారు ఎదగక పోవటం, ఆకులు పసుపు, ఎరుపు రంగులోకి మారుతాయన్నారు. కాబట్టి దాని ప్రభావం నుంచి నారును కాపాడటానికి సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. సాయంత్రం వేళలో నారుమడిలో నీరు తీసివేసి, పగటిపూట వెచ్చటి నీరు పెడుతూ ఉండాలన్నారు. రోజు సాయంత్రం ఒక అడుగు ఎత్తులో వెదురు బద్దలు అమర్చి దానిమీద సన్నటి ప్లాస్టిక్ షీట్ లేదా కల్లాల పట్టాలతో నారుమడి మీద కప్పి మరుసటి రోజు ఉదయం తీసివేయాలన్నారు. జింకు లోపం వలన ఆకులపై తుప్పు మచ్చలు ఏర్పడుతాయని.. అందుకు జింకు సల్ఫేట్ 2 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. నారు ఆరోగ్యంగా పెరగడడానికి యూరియా వేస్తున్నప్పుడు ఒక కిలో యూరియాకి 2 గ్రాముల కార్బెండాజిమ్, మాంకోజెబ్ మిశ్రమ మందును కలిపి పిచికారీ చేయాలన్నారు. కాండం తొలుచు పురుగు బారినుంచి కాపాడుకోడానికి కార్బోఫురాన్ 3జి గుళికలు ఎకరాకు సరిపడే నారుమడికి ఒక కిలో చొప్పున చల్లాలన్నారు. చలి తీవ్రత ఎక్కువ ఉండి మంచుతో కూడిన వాతావరణం ఉంటే.. అగ్గి తెగులు ఆశించకుండా ముందు జాగ్రత్తగా ట్రైసైక్లోజాల్ 0.6 గ్రాములు లీటర్ నీటికి చొప్పున పిచికారీ చేయాలని రైతులు సూచించారు.

పంటలపై అవగాహనతో అధిక ఉత్పత్తి



నవతెలంగాణ-జహీరాబాద్

పంటలు నాటేముందు వాటిపై అవగాహన కల్పించుకోవడంతో అధిక ఉత్పత్తి సాధ్యమని కెవికె శాస్త్రవేత్త రమేష్ అన్నారు. జహీరాబాద్ మండలం లచ్చునాయక్ తాండా, బిడెకన్నె గ్రామంలో డీడీఎస్ కెవికే శాస్త్రవేత్తలు, మల్లారెడ్డి యూనివర్సిటీ కళాశాల విద్యార్థినులు సంయుక్తంగా గ్రామీణ భాగస్వామ్య అంచనా(పీఆర్ఏ)ను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో కళాశాల విద్యార్థినులు గత నెలరోజులుగా.. అధికారుల, అంగన్వాడీ, పంచాయతీ సెక్రటరీ, ఏఈఓ గ్రామ పెద్దల సహకారంతో సేకరించిన సమాచారం ప్రకారం.. గ్రామంలో ఉన్న వనరులు, వాటిని ఏ విధంగా ఉపయోగించుకోవాలి, గ్రామంలో ఉన్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలను, చిత్రపటాలు అనగా వెన్ డైగ్రామ్, పై చార్ట్, టైం లైన్, ట్రీ డైగ్రామ్, గ్రామం యొక్క రూపు రేఖలు తెలియచేసిన చిత్రాలు గీసి రైతులకు క్లుప్తంగా వివరించారు. రైతులతో ముఖాముఖి చర్చ నిర్వహించారు. ఆ గ్రామంలో ఉన్న పంటలకు చెందిన మంచి నాణ్యమైన విత్తనాలు, విత్తనశుద్ధి,సేంద్రీయ ఎరువుల ఆవశ్యకత తయారీ గురించి వివరించారు. తర్వాత డా, సాయి ప్రియాంక, శాస్త్రవేత్త (విస్తరణ విభాగం) వ్యవసాయంలో ఉండే సాంకేతికతను ఉపయోగించుకొని రైతులు అందరూ లాభసాటిగా వ్యవసాయం చేయాలని.. ఇందులో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల సలహాలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బేడెకన్నె మాజీ సర్పంచ్ , రైతులు ప్రకాష్, చేంద్రమ్మ, సుభాష్, రమేష్, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, రైతులు విద్యార్థినులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) మహాసభలను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-కొండాపూర్

సంగారెడ్డి జిల్లాలో జనవరి 25నుంచి 28 వరకు జరిగే సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ మండల కార్యదర్శి కే.రాజయ్య పిలుపునిచ్చారు. మహాసభల జయప్రదానికి విరివిగి విరాళాలు అందజేయాలని కోరుతూ శనివారం ప్రచారం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలం లోని చాలా గ్రామాల్లో రోడ్లు గుంతలు పడి ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. వెంటనే ఈ రోడ్లకు మరమ్మ తులు చేయాలన్నారు. అలాగే మండల వ్యాప్తంగా ఉన్న కంపెనీల్లో అసంఘటిత కార్మికులను పర్మినెంట్ చేయా లన్నారు. ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలన్నారు. అలాగే చాలా మంది అర్హులకు కూడా పెన్షన్ రావట్లేదని.. వెంటనే వారికి పెన్షన్ మంజూ రు చేయాలన్నారు. ఇలాంటి ప్రజా సమ్యలపై నిరంతపం పోరాడుతున్న సీపీఐ(ఎం)కి అండగా నిలిచి.. పార్టీ మహాస భల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు బాబురావు, నాయకులు వెంకటేశం, సుదర్శన్,రాజు తదితరులు పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్లు ప్రారంభించిన మున్సిపల్ వైస్ చైర్మెన్



నవతెలంగాణ-సదాశివపేట

మున్సిపాల్టీ పరిధిలోని గాంధీచౌక్ ఆరో వార్డు సిద్దాపూర్ కాలనీలో ఏర్పాటు చేసిన సెంట్రల్ హైమాస్ట్ లైట్లను మున్సిపల్ వైస్ చైర్మెన్ చింతాగోపాల్ స్థానిక నాయకులతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజ్యసభ సభ్యుడు సంతోష్ రావు నిధులతో ప్రజల సౌకర్యార్థం హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. హైమాక్స్ లైటింగ్ ఏర్పాటుకు కృషిచేసిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌కు వార్డ్ ప్రజల తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఇంద్ర మోహన్ గౌడ్, ఆకుల శివ, చౌదరి ప్రకాష్, శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు శివరాజ్ పాటిల్, శతాని శ్రీశైలం, మోబిన్, నాగుల విజయ్‌కుమార్, కొత్త గొల్ల సోము, నాసిర్, సత్యనారాయణ, సత్యం గౌడ్, బరాడి శివ తదితరులు పాల్గొన్నారు.

టేకుర్‌లో ఉచిత పశువైద్య శిబిరం



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని టేకుర్ గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి మరియు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శనివారం ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా న్యాల్‌కల్ పశు వైద్యాధికారి గణేష్ మాట్లాడుతూ.. పశుపోషకులు పాడితో పాటు దూడల ఆరోగ్యం, పోషణపైన జాగ్రత్తలు తీసుకొవాలన్నారు. పశువుల్లో గర్భస్త వ్యాధుల వల్ల పాడి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. కాబట్టి రైతులు ఇలాంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాల న్నారు. గోపాలమిత్ర సూపర్ వైజర్ తుక్కారెడ్డి మాట్లాడు తూ.. లింగ నిర్ధారణ టీకాల గురుంచి వివరించారు. ఈ కార్యక్రమంలో గోపాల మిత్ర ద్వారా జన్మించిన మేలు జాతి దూడల ప్రదర్శన నిర్వహించినట్టు చెప్పారు. ఈ కార్యక్ర మంలో 9 పశువులకు గర్భనిర్ధారణ పరీక్షలు, 9 పశువులకు సాధారణ చికిత్సలు, మూడుపశువులకు గర్భాదారణ టీకాలు, 24 దూడలకు నట్టల నివారణ మందులు వేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో డా.గణేష్, సూపర్ వైజర్ తుక్కారెడ్డి, జెవీఓ కిషన్ రావు, ఓఎస్ మజీద్, మాజీ సర్పంచ్ అమిర్, గోపాల మిత్రలు ధనరాజ్, జనార్ధన్‌రెడ్డి, నాగప్ప, పాడి రైతులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నవ్య తెలుగు దినపత్రిక
3
మెదక్
ఆదివారం | 24 నవంబర్ 2024 | www.navatelangana.com

పాఠశాలలో అలరించిన అష్టావధానం, పుస్తకావిష్కరణ

- అవధాన పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం దత్తాత్రేయ శర్మ



నవతెలంగాణ-హవేలీఘనపూర్

విద్యార్థులు బాల్య దశ నుంచే పద్యంపై అవగాహన పెంచుకోవాలని అవదాన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు మరుమాముల దత్తాత్రేయశర్మ అన్నారు. శనివారం హవేలీ ఘనపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రముఖ యువ అవధాని అవుసుల భానుప్రకాష్ అష్టావధానం, బాల సాహితీవేత్త, స్థానిక తెలుగు ఉపాధ్యాయులు ఉండ్రాళ్ళ రాజేశం రచించిన బాలలార శతకం పుస్తకావిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశనుంచే సాహిత్యం వైపు విద్యార్థులు దృష్టి సారించినట్లయితే భవిష్యత్తులో ఏ రంగంలో ఉన్నా సమాజ సేవకు పాటు పడతారన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మధుమోహన్, ప్రధానోపాధ్యాయులు కరుణాకర్, నాగుల్ మీరా, పాఠశాల చైర్మన్ స్వాతి, తెలుగు ఉపాధ్యాయురాలు ఎల్లమ్మ, కవులు, కవయిత్రులు రాజమౌళి, గుండ్ల రాజు, దుడుగు నాగలత, అనిశెట్టి సతీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలి



నవతెలంగాణ-వెల్దుర్తి

18 ఏండ్లు నిండిన అర్హులైన ప్రతి యువతీ, యువకులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ఉమ్మడి మండలాల తహ సీల్దార్ జ్ఞానజ్యోతి రాజు పేర్కొ న్నారు. శనివారం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణంలో బిఎల్ఓలు ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పరిశీలించిన ఆయన మాట్లాడారు. ఈనెల 23, 24 తేదీల్లోగా రెండు రోజులపాటు ప్రత్యేక శిబిరం ఉన్నందున ప్రతి పోలింగ్ బూత్ కేంద్రం వద్ద సంబంధిత బిఎల్వోలు అధికారులు అందుబాటులో ఉంటారని తమ ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జయభరత్ రెడ్డి, బిఎల్వోలు ఉన్నారు.

అంగన్‌వాడీ చిన్నారులకు కుర్చీలు అందజేత

- చైర్మెన్ ప్రవీణ్ కుమార్



నవతెలంగాణ-చేగుంట

మండల కేంద్రంలోని వడియారం గ్రామంలో అం గన్వాడీ 4వ సెంటర్లో చదు వుకుంటున్న చిన్నారుల కు మండల మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ రజనకు ప్రవీణ్ కుమార్ 84 కుర్చీలను శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్ కార్యదర్శి రామచంద్రం, ఆకుల మల్లేశం, అంగన్వాడీ టీచర్లు రమాదేవి, రాణి, స్రవంతి, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో విద్యార్థులకు రక్త పరీక్షలు



నవతెలంగాణ-చేగుంట

మండలంలోని వడియారం ప్రాథమిక పాఠశాలలో అనీమియా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక వైద్య కేంద్రం సిబ్బంది విద్యార్థులకు రక్త పరీక్షలు శనివారం పాఠశాలలో నిర్వహించారు. పిల్లలు మట్టిలో ఆడుకోకుండా శుభ్రంగా చేతులు ఉంచుకోవాలన్నారు. అన్ని రకాల ఆహార పదార్థాలు తీసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్ధి రాములు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేష్, ఫార్మసిస్ట్ రమేష్, సూపర్వైజర్ సంపతి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి శనివారం అందజేశారు. పెద్దశంకరంపేట మండల పరిధిలోని జూకల్ గ్రామానికి చెందిన అనసూజకు రూ. 33 వేలు, రామోజీ పల్లి గ్రామానికి చెందిన, చిరంజీవికి రూ.25,500 వేల విలువ చేసే చెక్కులను మాజీ ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు దత్తు, సురేష్ గౌడ్, వెంకట్ రెడ్డి, యాదుల్ యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడి, బాలుడికి తీవ్ర గాయాలు



నవతెలంగాణ-చిన్న శంకరంపేట

మండల కేంద్రంలో ఇంటి ఆవరణలో మూడు సంవత్సరాల బాలుడు ఆడుకుంటున్న సమయంలో శనివారం వీధి కుక్కలు దాడి చేశాయి. బాలుడికి తీవ్ర గాయాలు కావడంతో ఆ బాలుడిని బాలుడి తల్లి స్థానిక ప్రభుత్వ దావకానకు తరలించారు. వైద్యులు చికిత్స చేశారు. ఈ సందర్భంగా కుమారుని తల్లి మాట్లాడుతూ గతంలో కూడా ఈ విధంగానే చాలా మంది పిల్లలను కుక్కలు దాడి చేశాయని ఆమె తెలిపారు. అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని ఆమె కోరారు.

మహిళా శక్తి భవనానికి నిధులు మంజూరు

నవతెలంగాణ-మెదక్

రాష్ట్ర ప్రభుత్వం మెదక్ జిల్లా కేంద్రంలోని మహిళా శక్తి భవనానికి నిధులు మంజూరు చేసిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు తెలిపారు. శనివారం భవన నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు ఉన్నటువంటి ఈ కార్యక్రమంలో గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు పంచాయతీరాజ్ ఈ నర్సింలు తహశీల్దార్ రష్యన్ బాబు పాల్గొన్నారు

సామూహిక సత్యనారాయణ వ్రతాలు



నవతెలంగాణ-పాపన్నపేట

కార్తీక మాసాన్ని పురస్కరించుకొని నాగ్సాన్‌పల్లి గ్రామంలోని మురళీకృష్ణ దేవాలయం వద్ద శ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి ఆధ్వర్యంలో సామూ హిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతినిత్యం భగవంతుడి వద్ద దీపం వెలిగించడం వల్ల మనిషికి మంచి ఆలోచనలు వస్తాయని అలాగే ప్రతినిత్యం సకల శుభాలు జరుగుతాయన్నారు, తద్వారా మనిషి ఆరోగ్య పరిస్థితి కూడా నిలకడగా ఉంటుందన్నారు. ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు శ్యాంసుందర్ శర్మ, రామ్ శర్మ రాజశేఖర్ శర్మ బొమ్మ యాబన్న సెట్, నర్సింలు సెట్, ఇంద్రసేనారెడ్డి, సాయిబాబా, మహేందర్, అంత శ్రీనివాస్, బొమ్మ ప్రసాద్, భక్తులు పాల్గొన్నారు.

మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ విజయం పట్ల హర్షం

- మండల బీజేపీ అధ్యక్షుడు కోణం విట్టల్



నవతెలంగాణ-పెద్దశంకరంపేట్

మహారాష్ట్ర ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుపొందడం పట్ల మండలంలో బీజేపీ అధ్యక్షుడు కోణం విట్టల్ హర్షం వ్యక్తం చేశారు. మహారాష్ట్రలో బీజేపీ గెలుపొం దడంతో శనివారం పెద్ద శంకరంపేట బీజేపీ కార్యాలయం వద్ద నాయకులు, కార్యకర్తలు బాణసంచా కాల్చి మిఠాయిలు తినిపించుకున్నారు. దేశవ్యాప్తంగా జరిగిన ఉప ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ మంచి ఫలితాలు సాధించిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు బండల శ్రావణ్ కుమార్, మంగలి కృష్ణ, బీజేపీ నాయకులు ఎర్ర శ్రీహరి, అంజన్న, రాజు, తదితరులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ క్రీడలో రాణించిన వారికి ఉజ్వల భవిష్యత్

- అథ్లెటిక్స్ సంఘం అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్



నవతెలంగాణ-సిద్దిపేట

అథ్లెటిక్స్ క్రీడలో రాణించిన వారికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని అథ్లెటిక్స్ సంఘం అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్ అన్నారు. శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జిల్లాస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ తల్లిదండ్రులకు, శిక్షకులకు, జిల్లాకు మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ సంఘం ప్రధాన కార్యదర్శి కర్రోళ్ల వెంకట స్వామి గౌడ్, జిల్లా సైకిల్ సంఘం అధ్యక్షులు బండారుపల్లి శ్రీనివాసులు, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి విక్రం రెడ్డి మాజీ, ఎస్‌జీఎఫ్ మాజీ సెక్రటరీ పన్యాల రామేశ్వర్ రెడ్డి ,గ్యాదరి బిక్షపతి, బయ్యరపు కనక రెడ్డి శిక్షకులు ప్రభాకర్ , నిశాంక్ గౌడ్ , సాగర్, లీలా ఆనంద్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇల్లు వచ్చేనా

- మా బాదలు తీర్చండి సారు
- ఇందిరమ్మ ఇండ్లకై ఎదురుచూస్తున్న నిరుపేదలు
- నివసించలేని పరిస్థితిలో నిరుపేదలు





మంజూరు చేసి వారి బాదలను తీర్చాలని వారు కోరుతున్నారు.

నవతెలంగాణ-మనోహరాబాద్

రెక్కాడితేగాని డొక్కనిండని నిరుపేదలు పిట్టల కులంవారు. ప్రతి రోజు రోడ్లపై పండ్లు అమ్మి పొట్టపోసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. కనీసం ఉండడానికి కూడా ఇల్లు లేని దీన పరిస్థితిలో ఒక వైపు చలితో ఇంటి పైకప్పు లేక నిద్రించలేని పరిస్థితి నెలకొంది. ఇల్లు కూలిపోయి ఉండడానికి కూడా వీలులేని దీనస్థితిలో జీవిస్తున్నారు. ప్రతి రోజు అడవులలో ఉన్న పండ్లు కాయలు తెంచుకుని వచ్చి రోడ్లపై అమ్ముకుంటూ జీవనం కొనసాగిస్తూ రాత్రి పూట కనీసం ఉండడానికి చోటులేని స్థితిలో ఉన్నారు. ఇప్పటికైనా తమ బాధలను గుర్తించి తమకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి తమ బాధలు తీర్చాలని కోరుతున్నారు. మనోహరాబాద్ మండలం దండుపల్లి మదిర గ్రామమైన పిట్టల వాడ ఉంది. గ్రామంలో సుమారు 46 కుటుంబాలు ఉండగా 155 మంది ఓటర్లు ఉన్నారు. గతంలో ఇదే గ్రామంలో గత కాంగ్రెస్ ప్రభుత్వం ద్వార లబ్దిపొందినట్లు తెలిపారు. ఆ ఇండ్లు ఇప్పుడు కూలిపోయి ఉండలేని పరిస్థితి నెలకొంది. పది సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికి తమ పిట్టల వాడను కనీసం పట్టించుకోలేదని తమకు డబుల్‌బెడ్‌రూంలను మంజూరు చేయలేదంటూ వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి రోజు రోడ్లపై పలు రకాల పండ్లను అమ్మి కుటుంబాలను పోషించుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు.

ఇందిరమ్మ ఇండ్లకై ఎదురుచూపు

కాగా రాష్ట్ర ప్రభుత్వం నియోజక వర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. దాంతో తమ బాదలు ఇప్పుడైనా తీరుతాయా అంటూ పిట్టలవాడ ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఇప్పటి వరకు నివసించేందుకు కనీసం ఇల్లు లేదని ఉన్న ఇల్లు పైకప్పు కూలిపోయి నివసించలేని పిరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ప్రకటించిన 3500 ఇండ్లలో మనోహరాబాద్ మండలానికి ఎన్ని ఇండ్లు మంజూరు చేస్తారో వేచి చూడాలి. అందులో నుంచి కనీసం ఇండ్లులేని పిట్టల వాడ ప్రజలకు ఇండ్లు మంజూరు చేసి వారి బాదలను తీర్చాలని వారు కోరుతున్నారు.

ఓటు బ్యాంకుగానే చూస్తున్నారు

తమను ఏ పార్టీ రాజకీయ నాయకులైనా కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తున్నారని తమ బాదలను తీర్చడంలో మాత్రం ముందుకు రావడంలేదని వారు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటి వరకు తమకు కులం సర్టిఫికేట్ కూడా లేకపోవడంతో తమ పిల్లలు చదువులను మధ్యలోనే ఆపేసే పరిస్థితి నెలకొందని అలాగే ఉద్యోగాలు వచ్చినప్పటికి కులం సర్టిఫికేట్ లేకపోవడంతో ఉద్యోగాలను వదులుకోవాల్సిన పరిస్థితి నెలకొందని తెలిపారు. పలు మార్లు తహశీల్దార్, ఆర్డీవో, కలెక్టర్‌ల దృష్టికి తీసుకెళ్లినా తమకు న్యాయం జరగడంలేదని వారు తెలుపుతున్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలోనే తాము ఇందిరమ్మ ద్వార లబ్దిపొందామని అప్పుడు ఇచ్చన ఇండ్లు పూర్తిగా ద్వసమైపోయాయని తిరిగి ఇప్పడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా తమకు స్వంత ఇంటిని మంజూరు చేసి తమ బాదలను తీర్చాలని వారు కోరుతున్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే

- పైలట్ ప్రాజెక్టు కింద మెదక్ జిల్లా
- జిల్లా ఎంపిక కావడం అభినందనీయం
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పైలెట్ ప్రాజెక్టు క్రింద మెదక్ జిల్లాకు చోటు కల్పించబడిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మండలంలోని లింగసాన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే తీరును కలెక్టర్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో తెలంగాణ రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు కింద మెదక్, నిజామాబాద్, మహబూబ్ నగర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలు ఎంపిక చేశారని కలెక్టర్ తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు కింద మన మెదక్ జిల్లాకు చోటు దక్కడ అభినందనీయమని, లింగ్ సాన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా సర్వే తీరును సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. లింగ్‌సాన్ పల్లి గ్రామం, మెదక్ మున్సిపాలిటీలో వార్డ్ నెంబర్, 05 ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. సర్వే వేగం పెంచాలని, తెలంగాణలో సొంత జాగా ఉండి ఇండ్లు లేని నిరుపేదలకు తొలిదశలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్, ఈఈ నర్సింలు, ఈడియం సందీప్, ఎంపీడీవో రవి ఈశ్వర్ గౌడ్, పంచాయతీ సెక్రెటరీ సంధ్య సంబంధిత అధికారులు పాల్గొన్నారు

12 దేశాల్లో విస్తరించిన సిమెంట్ కంపెనీ

- చీఫ్ మేనేజర్ మార్కెటింగ్ టి సతీష్ కుమార్



నవతెలంగాణ-వెల్దుర్తి : సిమెంట్ వ్యాపారంలో తిరుగులేని సంస్థగా ఎదుగు తున్న వికాట్ గ్రూప్‌కి చెందినగా భారతీయ సిమెంట్ అల్ట్రా ఫాస్ట్ పేరుతో ఫాస్ట్ సెట్టింగ్ సిమెంటును తెలంగాణలో విడుదల చేసిందని వికాట్ గ్రూప్ కంపెనీస్ ప్రపంచంలో 12 దేశాల్లో విస్తరించి ఉన్నాయని చీఫ్ మేనేజర్ మార్కెటింగ్ టి సతీష్ కుమార్ సీనియర్ టెక్నికల్ సర్వీసెస్ శ్రీకాంత్‌లు తెలిపారు. శనివారం వెల్దుర్తి మండల కేంద్రంలోని సహకార సంఘం ద్వారా నెలకొల్పిన దుకాణ సముదాయంలో శ్రీ రామలింగేశ్వర ట్రేడర్స్ ఆధ్వర్యంలో తాపీ మేస్త్రులకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డారు. భారతి సిమెంటు మార్కెట్లో లభించే ఇతర సిమెంట్లతో పోలిస్తే నిర్మాణ ప్రక్రియ చాలా వేగవంతంగా పూర్తవుతుందన్నారు. నిర్మాణం, దృఢత్వం, చాలా అధికం గా ఉంటుందని తెలియ జేశారు. భారతి సిమెంట్ తో ముఖ్యంగా స్లాబులు, పిల్లర్లు, బ్రిడ్జిలు, రహదారులకు, సైరైన ఎంపిక చేసుకోవడం జరుగుతుందన్నారు. సిమెంట్ వినియోగదారులకు ఉచిత సాంకేతిక సహాయం అందజేస్తామని స్లాబ్ కాంక్రీట్ సమయంలో నిపుణులైన భారతీయ సిమెంటు ఇంజనీర్లు సైట్ వద్దకే వచ్చి సహాయపడతారన్నారు. ఇంటి నిర్మాణంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి క్లుప్తంగా వివరించారు. సమావేశంలో పాల్గొన్న మేస్త్రీలం దరికీ లక్ష రూపాయల ప్రమాద బీమా పత్రాలను అందజేశారు. టెక్నికల్ సర్వీసెస్ అధికారి ఎం ప్రశాంత్, భారతి సిమెంట్ కంపెనీ డీలర్ టి.లింగమూర్తి, వెల్దుర్తి భారతి సిమెంట్ సబ్ డీలర్ నరేందర్ రెడ్డి, తాపీ మేస్త్రీలు పాల్గొన్నారు.

రైస్ మిల్లర్స్ లారీలను త్వరితగతిన అన్లోడ్ చేయించాలి

- తహశీల్దార్ రాజు



నవతెలంగాణ-వెల్దుర్తి

కొనుగోలు కేంద్రాల నుంచి రైస్ మిల్లర్లకు ధాన్యం తీసుకువచ్చిన లారీలను త్వరితగతిన అన్లోడ్ చేయించి పంపాలని తహసీల్దార్ రాజు అన్నారు. మండల కేంద్రంలోని రాఘవేంద్ర రైస్ మిల్లును శనివారం తనిఖీలు నిర్వహించారు. రైస్ మిల్ యజమానితో మాట్లాడారు. ఇప్పటివరకు ఎంత ధాన్యం మీ రైస్ మిల్‌కు వచ్చింది. ఇంకెంత రావాలి. అనే విషయంపై ఆరా తీశారు. స్టాక్ రిజిస్టర్ తనిఖీ చేశారు. సకాలంలో రైస్ మిల్‌లకు వచ్చిన లారీలను త్వరితగతిన అన్లోడ్ చేసి పంపించాలని రైస్‌మిల్ యజమానులకు సూచించారు. యాసంగి సీజన్ ప్రారంభమవుతుందని, రైతులందరూ విత్తనాల బస్తాల కొరకు పరుగులు తీస్తారన్నారు. అందుకు కొనుగోలు కేంద్రాల్లో దాన్యాన్ని త్వర త్వరగా తూకం వేసి పంపించాలని కొనుగోలు కేంద్రాల సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జయభారత్ రెడ్డి, రైస్మిల్ యజమానులు ఉన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం




నవతెలంగాణ-వెల్దుర్తి

యోగతో సంపూర్ణ ఆరోగ్యం పెంపొందుతుందని, ప్రతి ఒక్కరు తన జీవనశైలిలో యోగాను భాగస్వామ్యం చేసుకోవాలని శ్రీకృష్ణ అష్టంగ యోగ గురూజీ జగిత్యాలకు చెందిన శ్రీ కోటి కళింగ రాజు అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గత ఆరు రోజుల నుంచి సుమారు 48 మందికి ప్రతిరోజు ఉదయం 5 గంటల నుంచి యోగాసనాల కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గురూజీ శ్రీ కోటి కళింగరాజు మాట్లాడుతూ శారీరక వ్యాయామం చేయాలని ప్రస్తుత తరుణంలో మానసిక ఒత్తిడిని యువత ఎదుర్కోలేకపోవడంతో ధ్యానం యోగాతో మనసును కట్టడి చేసినట్లయితే మంచి మార్గం వైపు ప్రయాణించ్చన్నారు. నిత్య జీవితంలో యోగ అవసరమని, దీంతో ఒత్తిడి లేని శారీరక మానసిక ఆరోగ్యంతో జీవించవచ్చన్నారు. సనాతన ధర్మంలో రుషుల నుంచి మొదలు కొని యోగ సాధన చేసి సంపూర్ణ జీవితాన్ని కొనసాగించారన్నారు. ప్రపంచానికి భరతఖండం ఒక దైవ భూమి లాంటిదన్నారు. ప్రతి ఒక్కరు యోగ సాధన చేసి సంపూర్ణ ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

- దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెసు పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి




నవతెలంగాణ-చేగుంట

మండల కేంద్రంలోని ఐబి గెస్ట్ హౌస్‌లో శనివారం అర్హులైన లబ్దిదారునికి సీఎంఆర్ఎఫ్ చెక్కును దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాసరెడ్డి అందజేశారు. చేగుంట మండలం బోనాల గ్రామానికి చెందిన దశరథంకు శనివారం రూ.60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును మండల పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన లబ్దిదారులు సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాశాబోయిన భాస్కర్, పట్టణ యూవ నాయకులు సంద్రుగు శ్రీకాంత్, దుబ్బాక యూత్ అధ్యక్షులు సాయికుమార్ గౌడ్, అమర్ రెడ్డి, సోలిపేట ప్రసాద్ రెడ్డి, పద్మ రెడ్డి, ఓబీసీ అధ్యక్షులు అన్నం ఆంజనేయులు, ఎస్టీ సెల్ అధ్యక్షులు ఫకీర్ నాయక్, బోనాల గ్రామ అధ్యక్షుడు పుల్లూరి రమేష్, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కుటుంబాన్ని ఆదుకుంటా

- ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావ్



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

మెదక్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఆపదలో ఆదుకుంటానని, ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటానని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. శనివారం మండల పరిధిలోని లింగ సాన్ పల్లి తాండ చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పెంట్యా మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. పెంట్యా కుటుంబాన్ని ఆదుకుంటానని తెలిపారు.వాడి గ్రామంలో అగ్ని ప్రమాదంలో గాయపడి చనిపోయిన చిన్నారి సాయి వర్ధన్ కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. జక్కన్నపేట గ్రామానికి చెందిన షీలా ప్రభాకర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం జిల్లా నాయకులు పరశురామ్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్బర్, శ్రీకాంత్, లక్ష్మారెడ్డి,నాగిరెడ్డి, మామిళ్ల సాయిలు, పోశెట్టి, రామ్, రిజ్వాన్, దేవుజా, తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ విజ్ఞానమే దేశ అభివృద్ధికి పునాది



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

శాస్త్రీయ విజ్ఞానం దేశాభివృద్ధికి పునాదని పెద్ద శంకరంపేట ఎస్సై శంకర్, సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్ లు అన్నారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు అల్లాదుర్గం సీఐ రేణుక రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో మహిళల రక్షణ, వ్యక్తిత్వ వికాసం, సైన్సు, మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఎస్ఐ శంకర్, ఉప్పులేటి నరేష్ హాజరై మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలను విద్యార్థులు వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని. దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా సామాజికంగా మోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. బాల్యవివాహాలకు విద్యార్థులు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఉప్పులేటి నరేష్ మాంత్రికులు భూత వైద్యులు మోసం చేసే కుట్రలను సైన్స్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ విటల్, పోలీస్ సిబ్బంది జ్యోతి, రమేష్, రవి, స్పెషల్ ఆఫీసర్ విజయ, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు,

మెదక్ జిల్లాలో ప్రవేశించిన మాలల మహాపాదయాత్ర



నవతెలంగాణ-నిజాంపేట

మాల మహానాడు పాదయాత్ర మెదక్ జిల్లాలోని నిజాంపేట మండల కేంద్రంలోకి శనివారం సాయంత్రం ప్రవేశించింది. ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలల పాదయాత్ర భద్రాచలం నుంచి ప్రారంభించామన్నారు. డిసెంబర్ 1 వరకు హైదరాబాదులోని ఫేవరెట్ గ్రౌండ్లో మాలల మహాగర్జన నిర్వహించనున్నట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని తప్పు పట్టారు. ఎట్టి పరిస్థితుల్లో వర్గీకరణ చేయకూడదన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పోలీట్ బ్యూరో చైర్మన్ ర్యఖం శ్రీరాములు, రాష్ట్ర కార్యదర్శి ఉద్దండ పురం సత్యనారాయణ, వెన్న రాజు, మండల మాల మహానాడు అధ్యక్షుడు బండారి చంద్రయ్య, గౌరవాధ్యక్షులు భత్తుల రాజయ్య, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు టంకరి లక్ష్మణ్, రాగుల బాబు , తదితరులు పాల్గొన్నారు.

వేద పండితులచే వైభవంగా అయ్యప్ప పడిపూజ



నవతెలంగాణ-చిన్న శంకరంపేట

వైభయంగా వేద పండితులచేత అయ్యప్ప పడిపూజ జరిపారు. చిన్న శంకరంపేట మండల కేంద్రంలో ప్రముఖ న్యాయవాది జనార్దన్ రెడ్డి, కృష్ణారెడ్డి స్వాముల ఆధ్వర్యంలో జనార్దన్ రెడ్డి స్వామి వ్యవసాయ క్షేత్రంలో శనివారం అయ్యప్ప పడిపూజ వైభవంగా జరిగింది. స్వాముల శరణు ఘోష, భక్తుల జయజయ ధ్వానాలు. గురుస్వాముల వేద మంత్రోచ్చరణాల మధ్య గణపతి, సుబ్రమణ్యం, అయ్యప్ప స్వామి పూజ నిర్వహించారు .వేద పండితులు, మెదక్ అయ్యప్ప దేవాలయం గురుస్వాములు హరిదాస్, వైద్య రాజు మంత్రోచ్చరణాలు చేయగా అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహానికి అభిషేకం నిర్వహించారు. భజన బృందం పాడిన పాటలు భక్తులను అలరించాయి. జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మి శారద, లీగల్ ఎయిడ్ చైర్మెన్ జితేందర్, జూనియర్ సివిల్ న్యాయమూర్తి సిరి, సౌజన్య, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుభాష్ గౌడ్, న్యాయవాదులు పోచయ్య, బాలయ్య, వెంకటేశం, చంద్రా రెడ్డి, సంతోష్ రెడ్డి, శోభన్ గౌడ్, వినోద్ శ్రీవాత్సవ్, జీవన్ రావు, వినోద్, ఆకుల శ్రీనివాస్, చిరంజీవులు, వేద పండితులు శంకర్, గురుస్వాములు రామాంజనేయులు, శ్రీకాంత్ రెడ్డి, గుండు రమేశ్, గంగ నరేందర్, రమేష్ గౌడ్ తదితరులు పూజలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

నిరుపేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

- ఎమ్మెల్యే సునీత రెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

నిరుపేదలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స చేసుకొని లక్షల్లో బిల్లు చెల్లించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వీరందరికీ సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో దోహదపడుతుందని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణానికి చెందిన నజీమా బేగంకు మంజూరైన రూ.60 వేల చెక్కును, అలాగే నర్సాపూర్ మండల పరిధిలో గల తుల్జారాంపేట తండాకు చెందిన పాత్లోత్ సక్రికి మంజూరైన రూ.48 వేల విలువగల చెక్కులను ఎమ్మెల్యే సునీతా రెడ్డి లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స చేసుకొని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఎంతగానో దోహదపడుతుందని ప్రతి ఒక్కరు సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ సామ్య నాయక్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, సత్యం గౌడ్, యాద గౌడ్, షేక్ హుస్సేన్, మహేందర్ రెడ్డి, ప్రసాద్ ఆనంద్ కుమార్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

75వ రాజ్యాంగ దినోత్సవాన్ని విజయంతం చేయాలి



నవతెలంగాణ-నార్సింగి

మెదక్ పట్టణంలోని ఇందిరాగాంధీ అవుట్ డోర్ ఆడిటోరియంలో 75 ఏళ్ల రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్)జాతీయ కార్యదర్శి పి.శంకర్ తెలిపారు. శనివారం నార్సింగిలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బీఆర్అంబేద్కర్ అందించిన భారత రాజ్యాంగానికి 75 ఏళ్లు నిండిన సందర్భంగా ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. తరతరాలుగా కుల వ్యవస్థ మూలంగా విద్య, ఉపాధి, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలకు దూరంగా నెట్టి వేయబడి బానిసలుగా జీవిస్తున్న కోట్లాది మంది అణగారిన వర్గాల జీవితాలలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అందించిన భారత రాజ్యాంగం వెలుగులు నింపిందని అన్నారు. ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి జరిగే రాజ్యాంగ దినోత్సవ ఉత్సవ సభకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి కుంట బాల్ రాజు, బీసీ సంక్షేమ సంఘం నాయకుడు కండ్లకొయ యాదగిరి, ఫిషెర్మన్ కమిటీ మండల చైర్మన్ గుర్రాల సుధాకర్, జెట్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

రానున్న కాలంలో ప్రాంతీయపార్టీలదే హవా

నవతెలంగాణ-మెదక్ :

రాబోయే కాలంలో దేశవ్యాప్తంగా ప్రాంతీయ పార్టీలదే హవా కొనసాగుతుందని చెప్పడానికి మహారాష్ట్ర , జార్ఖండ్ రాష్ట్రాలే ఒక చక్కటి ఉదాహరణ అని మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి తెలిపారు. మహారాష్ట్రలో ఉన్న రెండు శివసేన పార్టీలు అదే రాష్ట్రంలో ఉన్న రెండు ఎన్సిపి పార్టీలకు వచ్చిన సీట్లు, ఓట్లు పరిశీలిస్తే అదేవిధంగా జార్ఖండ్ రాష్ట్రంలో కూడా అక్కడి ప్రాంతీయ పార్టీ అయిన జార్ఖండ్ ముఖ్య మోర్చా పార్టీకి వచ్చిన సీట్లు, ఓట్లు గాని పరిశీలిస్తే కచ్చితంగా రాబోయే కాలం అంతా కూడా ప్రాంతీయ పార్టీల హవానే కొనసాగుతుందన్నారు. ముఖ్యంగా మన తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికిప్పుడు ఒకవేళ ఎన్నికలు నిర్వహించినట్లయితే ఖచ్చితంగా ఇక్కడ వందకు పైగా సీట్లు బీఆర్ఎస్ కచ్చితంగా గెలుస్తుందన్నారు.

లోక్ అదాలత్ పోలీస్ సమన్వయ సమావేశం

- డిసెంబర్ 14న జాతీయ లోక్ అదాలత్
- ప్రిన్సిపల్ అడిషనల్ సివిల్ జెడ్జ్ బి.ప్రయాంక



నవతెలంగాణ- గజ్వేల్/గజ్వేల్ రూరల్

డిసెంబర్ 14న జాతీయ లోక్ అదాలత్ గజ్వేల్ కోర్టు ఆవరణలో నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ అడిషనల్ సివిల్ జెడ్జ్, మండల సేవాధికార సంస్థ చైర్మెన్ బి.ప్రయాంక పేర్కొన్నారు. శనివారం కోర్టు ఆవరణలో పోలీస్ వారితో సమ్మన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని డిసెంబర్ 14 తేదీన గజ్వేల్ కోర్టు ఆవరణలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సుప్రీం కోర్టు పిలుపుమేరకు జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగ్గ కేసుల పరిష్కారం జరుగుతుందన్నారు. సత్వర, సమన్యాయం కొరకు లోక్ అదాలత్ చక్కని వేదికని వారు అభివర్ణించారు. కక్షిదారులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలన్నారు.ఇందుకు పోలీస్ విభాగము సంబందిత అధికారులు కృషిచేసి ఎక్కువ ఉండాలన్నారు.అందరికి న్యాయం చేసేందుకు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబంది, కోర్ట్ సిబంది, మండల లీగల్ సర్వీస్ సిబ్బంది, నర్సింహా చారి, కోర్ట్ సిబంది, తదితరులు పాల్గొన్నారు.

సమస్యను పరిష్కరించిన కార్యదర్శి కి కృతజ్ఞతలు



నవతెలంగాణ- తొగుట

2 నెలల్లో సమస్యను పరిష్కరించి పెన్షన్ మంజూరి చేయించిన కార్యదర్శి కి లబ్దిదారురాలు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం వేంకట్రావు పేట్ గ్రామానికి చెందిన నాగు లపల్లి ఎల్లవ్వ భర్త మూడేండ్ల క్రితం మృతి చెందాడు. గత ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం వృద్ధాప్య పెన్షన్ వస్తున్న భర్త మృతి చెందిన 2, 3 నెలల్లో భార్యకు పెన్షన్ మంజూరు కావాలి. గ్రామ పంచాయతీ చుట్టూ కాళ్ళు అరిగెల తిరిగిన పెన్షన్ మంజూరు కాలేదు. వేంకట్రావు పేట బదిలీ పై వచ్చిన నూతన కార్యదర్శి బాధ్యతలు తీసుకున్న రవీందర్‌ను కలిసి తన గోడును వెళ్ళబోసుకుంది. 76 ఏండ్లు ఉన్న తనకి కొడుకులు లేరని, బీపీ గోళీలకు కూడా డబ్బులు లేవని కన్నీటి పర్యంతం అయ్యింది. కార్యదర్శి 2 నెలల్లో సమస్యనీ పరి ష్కరించి పెన్షన్ మంజూరు కృషి చేశాడు. పెన్షన్ మంజూరు అయిన విషయం తెలుసుకున్న లబ్ది దారురాలు కార్యదర్శికి కృతజ్ఞతలు తెలిపింది. తొగుట ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి పంచాయతీ కార్యదర్శిని అభినందించారు.

వరి కొనుగోళ్లను సందర్శించిన ఏఈఓలు



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండల కేంద్రంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఏఈఓలు చంద్రప్రకాశ్, విజయ్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధరతో పాటు సన్నాల బోనస్‌ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దళారుల వద్ద అమ్మి మోసపోవద్దని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-సిద్దిపేట

మేడిపల్లి, మల్లారం 33/11 కేవీ సబ్ స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా మేడిపల్లి, ఇబ్రహీం నగర్, కస్తూరిపల్లి, మల్లారం, సికిందలాపూర్ గ్రామాల్లో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏడీఈ శ్రీనివాసులు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా అంతరాయం ఉంటుందని తెలిపారు. విద్యుత్ వినియోదారులు, వ్యవసాయదారులు, పరిశ్రమల వారు తమకు సహకరించాలని కోరారు.

పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి సంరక్షించాలి



నవతెలంగాణ-చేర్యాల

పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పంచాయతీ కార్యదర్శి రాగుల రాంబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరాఠీ సంతోష్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం మండల పరిధిలోని శభాష్ గూడెం గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాల ఆవరణలో పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో కరివేపాకు, మునగ, పూల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో మొక్కలు నాటడం వల్ల మధ్యాహ్న భోజనానికి అవసరం పడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు బండకింది స్వప్న, అంగన్ వాడీ టీచర్ గంధాల రజిత, ఏఎన్ ఎం పడాల రజిత, ఆశ వర్కర్ అనిత, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-నంగునూరు

నేడు నంగునూరులో విద్యుత్ తీగల కింద చెట్లు ట్రిమ్మింగ్ పని ఉన్నందున విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని అసిస్టెంట్ డివిజన్ ఇంజనీర్ సుధాకర్ రెడ్డి, ఏఈ మారుతి తెలియజేశారు. ఉదయం 09.00 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 వరకు 11 కేవీ నంగునూరు టౌన్ ఫీడర్ ఎల్ సీ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. విద్యుత్ వినియోగదారులు, రైతులు అందరూ సహకరించాలని కోరారు

గుగ్గీల్లలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని గుగ్గీల్ల గ్రామ పంచాయతీ కార్యలయం వద్ద బెజ్జంకి ఆరోగ్య కేంద్రం అధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్బంగా వైద్యులు కృష్ణ తేజ, బాగ్యలక్ష్మి గ్రామ ప్రజలకు బీపీ, షుగర్ వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం రోగులకు మందులు పంపిణీ చేశారు. ప్రభుత్వాస్పత్రి వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ కృష్ణ తేజ సూచించారు. ఎంఈఎం సులోచన, ఏఎన్‌ఎం వాణి కుమారి, ఆశా కార్యకర్తలు రజిత, స్వప్న, లావణ్య, మనీషా, నాగమణి పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ప్రయాణం సురక్షితం

- ఆర్టీసీ వీబీవోలు ఆర్పీ రెడ్డి, జయేందర్ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్

ఆర్టీసీ బస్సు ప్రయాణం ప్రయాణికులకు ఎంతో సురక్షితమని ఆర్టీసీ వీబీఓలు ఆర్పీ రెడ్డి, జయేందర్ రెడ్డి అన్నారు. శనివారం గజ్వేల్ మండలంలోని శ్రీగిరి పల్లి గ్రామంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో ఆధ్వర్యంలో వికలాంగులకు ఆర్టీసీ రాయితీపై బస్సు పాసులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ అన్ని సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. ప్రయివేట్ వాహనాల్లో వెళ్లకుండా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బలోపేతానికి ప్రయాణికులకు అన్ని మౌలిక సదుపాయాలను సమకూర్చిందన్నారు. వివాహాలకు, శుభకార్యాలకు, శబరిమలకు అద్దె బస్సులు బుక్ చేసుకోవాలని కోరారు. ఈ సదవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో వనమహొత్సవ కార్యక్రమం



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల, రేబర్తి జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో, వన మహోత్సవం కార్యక్రమంను ఎంపీడీవో రామ్మోహన్, ఎంఈఓ వరదరాజులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వన మహోత్సవంలో భాగంగా పాఠశాలల్లో కరివేపాకు మొక్కలను నాటినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు గద్ద వెంకటేశ్వర్లు, మాధవ్ జాదవ్, ఎస్ ఓ స్వప్న, ఉపాధ్యాయులు చంద్ర భాను, కనకయ్య, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు సహకరించాలి

- ప్రభుత్వ ప్రధాన సలహాదారుకు మాజీ ఎమ్మెల్యే, కిరణ్ కుమార్ వినతి



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాలను రెవిన్యూ డివిజన్‌గా ఏర్పాటుకు సహకరించాలని కోరుతూ శనివారం ముఖ్యమంత్రి వ్యవహారాల ప్రధాన సలహాదారులు వేంనరేందర్ రెడ్డిని మాజీ ఎమ్మెల్యే నాగపురి రాజలింగం గౌడ్, ఆయన తనయుడు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కిరణ్ కుమార్ గౌడ్ హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జనగామ నియోజకవర్గంలోని చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, దూలిమిట్ట మండలాల ప్రజలు పడుతున్న ఇబ్బందులను వేంనరేందర్ రెడ్డికి వివరించినట్లు వారు తెలిపారు. చేర్యాల ప్రాంత ప్రజల ఆకాంక్ష అయిన రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని కోరగా సంబంధిత అధికారులతో మాట్లాడుతానని వేం నరేందర్ రెడ్డి హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు.

ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు







నవతెలంగాణ-మద్దూరు/రాయపోల్

ఆయిల్ పామ్ సాగుతో రైతులు అధిక లాభాలు పొందవచ్చని మద్దూరు ఏఈఓ రాజు,ఆయిల్ పెయిడ్ ఫీల్డ్ ఆఫీసర్ అంజనేయులు, దౌల్తాబాద్ ఏఈఓ శిరీషలు అన్నారు. శనివారం మద్దూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏఈఓ రాజు, దౌల్తాబాద్ మండలం కోనాపూర్ గ్రామంలో ఆయిల్ పెయిడ్ ఫీల్డ్ ఆఫీసర్ అంజనేయులు, దౌల్తాబాద్ ఏఈఓ శిరీషలు ఆయిల్ పామ్ రైతులకు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వేర్వేరుగా మాట్లాడుతూ ఆయిల్ పామ్ గెల టన్ను ధర రూ.19 వేలు పలుకుతుందని తెలిపారు. కొత్తగా ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు 90 శాతం సబ్సిడీ ఎస్సీ, ఎస్టీ రైతులకు 100శాతం సబ్సిడీ డ్రిప్ మొక్కలకి ఇవ్వడం జరుగుతుంది. అని అన్నారు. రైతులందరూ ఆయిల్ పామ్ సాగు చేసి అధిక దిగుబడులు పొంది అధిక లాభాలు పొందాలని కోరారు. పామాయిల్ చెట్లు నాటిన 14 నెలలకు పూత ప్రారంభమవుతుందని మొక్క 30 నేలలు వయసు వచ్చేవరకు లేత దశలో మగ ఆడ పుష్పాలన తప్పనిసరిగా తొలగించాలి. తద్వారా చెట్టు యొక్క మాను (మొదలు భాగం) బాగా ఊరుతుంది తద్వారా 36 నెలల వయసు లో గెలల బరువు బాగా వస్తుంది. ఎకరానికి నికరంగా ప్రతి ఏడాది 10 టన్నుల పామాయిల్ దిగుబడిని పొందవచ్చని తెలిపారు. ఐదేండ్ల తర్వాత ఆయిల్ పాములో కోకో పంట కూడా వేసుకోవచ్చు దీనివలన అధిక లాభాలు నికరంగా ఎకరానికి లక్ష వరకు ఆదాయం పొందవచ్చు అన్నారు. తెలంగాణ ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలోనే మార్కెటింగ్ సదుపాయం ఉంటుందని గేలలు ఫ్యాక్టరీకి సరఫరా చేసిన మూడు రోజుల్లో నగదు రైతు ఖాతాల్లో జమ అవుతుందని తెలిపారు. సిద్దిపేట జిల్లాలో ఇప్పటివరకు 11 వేలఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగులో ఉందన్నారు. ఆయిల్ ఫామ్ తోటలో మూడేండ్ల ఏండ్ల వరకు అంతర పంటలు వేసుకోవచ్చు మొక్కజొన్న వేరుసెనగ పప్పు ధనియాల వంటి అనేక పంటలు సాగు చేసి అధిక దిగుబడులు పొందవచ్చని రైతులకు సూచించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ రాకేష, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం కేశవపూర్ గ్రామంలో వ్యవసాయ విస్తరణ అధికారి సింధుజ, హార్టికల్చర్ ఆఫీసర్ బాలాజీ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ తోటను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆయిల్ పామ్ మొక్కలు నాటిన తర్వాత నాలుగేండ్లకు దిగుబడి మొదలై 30 ఏండ్ల వరకు దిగుబడి వస్తుందని తెలియజేశారు. మొదటి మూడేండ్లు అందులో అదనపు పంటలు కూడా వేసుకోవచ్చు అన్నారు. అలాగే ఎకరానికి 57 మొక్కలు పెట్టుకోవాలని తెలంగాణ ఉద్యానవన శాఖ వారు మొక్కలపై డ్రిప్ సబ్సిడీ కూడా అందిస్తోందని అన్నారు. అంతేకాకుండా మార్కెటింగ్ సమస్య కూడా లేకుండా అందుబాటులో మార్కెట్‌లో ఏర్పాటు చేస్తున్నారని తెలియజేశారు. కాబట్టి రైతులు ఆయిల్ పామ్ సాగు చేపట్టి అధిక లాభాలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్ తస్లీమా, ఆయిల్ ఫెడ్ ఆఫీసర్ రవళి, డ్రిప్ కంపెనీ ఆఫీసర్ భరత్, ప్రభాకర్, తిరుపతి, రాజేశం, తదితరులు, పాల్గొన్నారు.

నవతెలంగాణ వార్తకు స్పందన...

- గుత్తేదారు నిర్లక్ష్యంతోనే..రోడ్డుపై మురుగు నీరు
- పంచాయతీ రాజ్ ఏఈ సమ్మయ్య స్పష్టం
- పునర్మిణానికి కలెక్టరుకు ప్రతిపాదనలు



నవతెలంగాణ-బెజ్జంకి



మండల కేంద్రంలో గత కొద్ది నెలల క్రితం నిర్మించిన అంతర్గత మురికి కాల్వ నీరు రోడ్డుపై పారుతుండడంతో నవతెలంగాణ దినపత్రిక బాధ్యులెవరూ..! శీర్షికతో శనివారం వార్తను ప్రచురించింది. నవతెలంగాణ దినపత్రిక వార్తకు పంచాయతీ రాజ్ శాఖ ఏఈ సమ్మయ్య స్పందించారు. గుత్తేదారు నిర్లక్ష్యం వల్లే మురుగు నీరు రోడ్డుపై పారుతోందని ఏఈ సమ్మయ్య స్పష్టం చేశారు. మురికి కాల్వను పునర్మిణాం చేపడుతామని ఏఈ తెలిపారు.

రూ.90 లక్షల ప్రతిపాదనలు

మండల కేంద్రంలో పూర్తిగా అంతర్గత మురికి కాల్వల నిర్మాణానికి ఎన్‌ఆర్ జీఎస్ పథకంలో రూ.90 లక్షల ప్రతిపాదనలను కలెక్టరుకు పంపించామని ఏఈ సమ్మయ్య తెలిపారు. కలెక్టరు మంజూరీ చేస్తారని ఏఈ సమ్మయ్య శనివారం ఆశాభావం వ్యక్తం చేశారు.

రాష్ట్ర న్యాయమూర్తిని కలిసిన కలెక్టర్

- పుష్పగుచ్చం అందజేసి స్వాగతం





నవతెలంగాణ-బెజ్జంకి

రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తి నచ్చరాజు వెంకట శ్రావణ్ కుమార్ తన స్వగ్రామం మండల పరిధిలోని గుగ్గీల్లలో బస చేయగా శనివారం కలెక్టర్ మనుచౌదరి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. న్యాయమూర్తి వెంకట శ్రావణ్ కుమార్ కలెక్టర్ మను చౌదరిని శాలువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం న్యాయమూర్తి తన బాల్యం, విద్య, జ్ఞాపకాల ప్రదర్శనతో కలెక్టరుకు వివరించారు. అనంతరం కలెక్టర్ మనుచౌదరి న్యాయమూర్తికి చిత్రపటాన్ని జ్ఞాపికను అందజేశారు. డీపీఓ దేవకి దేవి, డీఎల్పీఓ వెంకటేశ్వర్లు, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ శ్రీరాం రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీఓ ప్రవీన్, ఎంపీఓ మంజుల, మిషన్ భగీరథ ఏఈ అనిత, పంచాయతీ కార్యదర్శులు జీవన్ రెడ్డి, సురేశ్, కరీం, మునీరుద్దీన్, ప్రసాద్, రాజిరెడ్డి, హజరయ్యారు.

-కలెక్టరుకు గ్రామస్తుల ఘన స్వాగతం..

గుగ్గీల్ల గ్రామ పర్యటనలో కలెక్టర్ మను చౌదరికి గ్రామస్తులు డప్పుచప్పుల్లతో ఘన స్వాగతం పలికారు. మాజీ సర్పంచ్ నాగ భూషణం, ఉపాధ్యాయుడు నారోజు శంకరా చారి, పలువురు గ్రామస్తులు కలెక్టర్ మను చౌదరికి పుష్పుగుచ్చం అందించి శాలువా కప్పి సన్మానించారు.

లద్నూర్ ఆసుపత్రిలో కనిపించని స్వచ్ఛత

- ఆస్పత్రి ఆవరణలో మొలసిన పిచ్చి మొక్కలు, నిలిచిన మురుగునీరు
- పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ-మద్దూరు

ప్రజలకు ఆరోగ్య విషయంలో సూచనలు చేసే ఆసుపత్రిలోనే స్వచ్ఛత కనిపించకపోవడం విడ్డూరంగా ఉంది. మద్దూరు మండలంలోని లద్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో పిచ్చి మొక్కలు ఏపుగా మొలకెత్తడంతో ఆసుపత్రికి వచ్చే రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆసుపత్రి పక్కనే గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బాలవికాస త్రాగునీరు శుద్ధి కేంద్రం ఏర్పాటు చేయడంతో వృధాగా వెళ్లే నీరు ఆస్పత్రి ఆవరణలోకి చేరి బురద గుంటగా మారింది. పిచ్చి మొక్కలు ఏపుగా మొలవడంతో దోమలు స్వైర్య విహారం చేస్తూ ప్రజలను అనారోగ్యాలకు గురి చేస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదు. బాల వికాస త్రాగునీరు శుద్ధి కేంద్రం వద్ద ఏర్పాటుచేసిన ట్యాంక్ నుంచి వృధాగా నీరు వెళ్లడంతో ఆసుపత్రిలో బురదమయంగా మారుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆస్పత్రిలో పిచ్చి మొక్కలు మొలచిన అపరిశుభ్రంగా ఉన్న సంబంధిత పంచాయతీ అధికారులు వైద్యాధికారులు పట్టించుకోకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ ఆసుపత్రిలో అపరిశుభ్రంగా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి వృధాగా వెళుతున్న నీటితో మొక్కలు పెంచవచ్చని గ్రామ ప్రజలు సూచించారు.

విద్యార్థి దశ చాలా కీలకమైనది

- సోషల్ మీడియా, సినిమాలకు అట్రాక్ట్ కావొద్దు
- గజ్వేల్ సీఐ బి.సైదా





నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

విద్యార్థి దశ చాలా ముఖ్యమైనదని సోషల్ మీడియా, సినిమాలకు అట్రాక్ట్ అయి జీవితాలు నాశనం చేసుకోవద్దని గజ్వేల్ సీఐ బి.సైదా అన్నారు. శనివారం గజ్వేల్ పట్టణంలో గజ్వేల్ సెయింట్ పీటర్స్ విద్యార్థినీ, విద్యార్థులకు అంటి డ్రగ్స్, చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సీఐ మాటాడుతూ అంటి డ్రగ్స్, మహిళల రక్షణకు ఉన్న చట్టాల సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించమన్నారు. ప్రతి విద్యార్థిని గుడ్ టచ్ బాడ్ టచ్, ఈవిటీజింగ్, గంజాయి, మత్తు పదార్థాలు డ్రగ్స్‌కి దూరంగా ఉండాలన్నారు. సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్త వహించాలన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. షీటీం యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, అవగాహన కల్పించామన్నారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన పోలీసులకు సమాచారం అందించాలన్నారు. వెంటనే డయల్ 100, సిద్దిపేట షిటీమ్ వాట్సప్ నెంబర్ 8712667434, స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498, మహిళా పోలీస్ స్టేషన్ సిద్దిపేట 8712667435 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని పేర్కొన్నారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 సైబర్ సెల్ హెల్ప్ లైన్ నెంబర్ కు ఫోన్ చేసి తెలపాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ జీబై థామస్, అధ్యాపకులు, గజ్వేల్ షీటీమ్ ఏఎస్ఐ శ్రీరాములు, మహిళా కానిస్టేబుల్ శ్యామల, కానిస్టేబుళ్లు మహేష్, రామచంద్రారెడ్డి పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్ మార్కెట్‌లో అక్కన్నపేట యూత్ హవా



నవతెలంగాణ-అక్కన్నపేట

హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో చైర్మెన్‌గా చిగురుమామిడికి చెందిన కంది తిరుపతిరెడ్డి, హుస్నాబాద్‌కు చెందిన బంక చందు, వైస్ చైర్మెన్‌గా ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఇందులో ఎంతో కాలం నుంచి కాంగ్రెస్ పార్టీలో పని చేసిన యువతకు స్థానం కల్పించడం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అక్కన్నపేట మండలం నుండి మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా ఎస్టీ సెల్ అధ్యక్షుడు కరంతోతు రవి, రేగొండ నుంచి బైకానీ శ్రీనివాస్, చౌటపల్లి నుంచి పత్తిపాక త్రిమూర్తికి స్థానం లభించింది. ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతూ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్‌లో పని చేసిన అనుభవాన్ని గుర్తించి మార్కెట్ కమిటీలో స్థానం కల్పించినందుకు డైరెక్టర్లు ధన్యవాదాలు తెలిపారు.

రాజ్యాంగ విలువల పరిరక్షణ ప్రచారోద్యమం

- డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్



నవతెలంగాణ-గజ్వేల్

నవంబర్ 26 భారత రాజ్యాంగ 75వ దినోత్సవం నుంచి జనవరి 26 గణతంత్ర దినోత్సవం వరకు డీబీఎఫ్ అధ్వర్యంలో భారత రాజ్యాంగ విలువల పరిరక్షణ ప్రచారోద్యమం నిర్వహిస్తున్నట్లు దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామిలు తెలిపారు. శనివారం గజ్వేల్ అంబేద్కర్ విగ్రహం సర్కిల్ వద్ద కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రచారోద్యమంలో బాగంగా ప్రతి రోజు భారత రాజ్యాంగ పిఠికను ప్రతిజ్ఞ చేద్దామన్నారు. భారత రాజ్యాంగం పై విద్యార్థలకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, భారత రాజ్యంగ పుస్తకాలను, అంబెద్కర్ జీవిత చరిత్ర పుస్తకాలను అందించాలని కోరారు. సదస్సులు, సమావేశాలు, పాదయాత్రలు చేసి రాజ్యాంగ విలువలైన పై ప్రజలలో ఆవగాహన కల్పించాలన్నారు. డిసెంబరు 3న వికాలంగుల దినోత్సవాన్ని, డిసెంబరు 6 అంబేద్కర్ వర్ధంతిని, డిసెంబరు 10 న మానవ హక్కుల దినోత్సవం, జనవరి 3 న చదువుల తల్లి సావిత్రి బాయి పూలే జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా చేసుకొవాలని పిలుపు నిచ్చారు. భారత రాజ్యాంగం, భారత రాజ్యాంగ పీఠిక, అనేక చట్టాలను సక్రమంగా అమలు చేయాలని ఉద్యమించాలన్నారు. 60 రోజుల ప్రచారోద్యమంలో ప్రజల గోడు వినాలని కార్యకర్త లకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో డీబీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు, దళిత నేతలు బాల్ నర్సు, చంద్రం,వినోద తదితరులు పాల్గొన్నారు.

యూఈఈయూ డివిజన్ మహాసభను జయప్రదం చేయలి



నవతెలంగాణ-తొగుట

యుఈఈయు డివిజన్ మహాసభను జయప్రదం చేయాలని యుఈఈయు రాష్ట్ర ఆర్గ నైజింగ్ సెక్రెటరీ గుంటిపల్లి సధాకర్ పిలుపునిచ్చారు. శనివారం తొగుట సెక్షన్ కమిటీ సమావేశం గుర్రం శ్రీనివాస్ అధ్యక్షతన లింగాపూర్ సబ్ స్టేషన్ లో నిర్వహించారు. ఈ సంధ్బంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం గజ్వేల్‌లో నిర్వహించే యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్, డివిజన్ మహాసభను జయప్రదం చేయలని కోరారు. ఈ సమావేశానికి డివిజన్ పరిధిలోని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో కార్మికుల సమస్యలపై చర్చించి భవిష్యత్తులో వాటి పరిష్కారానికి కృషి చేసేందుకు ఎంతో ఉపయోగ పడుతుందని అన్నా రు. అంతకు ముందు నూతన కమిటీ ఎన్నుకున్నా రు. నూతన అధ్యక్షులుగా గుర్రం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కే. మల్లికార్జున్, క్యాషియర్, అర్. నర్సింలు, ఉపాధ్యక్షులు గా వి. శ్రీనివాస్ రెడ్డి, ఆర్. రాజు, వై. స్వామిలు ఎంపిక అయ్యరని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీజీఎస్పీడీసీఎల్ కంపని సహా య కార్యదర్శి రామగౌని రవికుమార్, కంపనీ సభ్యులు బండ్ల శ్రీనివాస్, సోషల్ మీడియా కన్వీనర్ దూలం యాదగిరి గౌడ్, డివిజన్ సహాయ కార్యదర్శి సిరినేని భూపతి రాజు, నాయకులు మల్లేశం, సదయ్య, మహేష్, శ్రీకాంత్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమాన్ని సందర్శించిన ఎన్సీసీ విద్యార్థులు







నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని సెయింట్ మేరీస్ విద్యానికేతన్ హై స్కూల్‌కు చెందిన ఎన్‌సీసీ విద్యార్థులు సందర్శించారు. శనివారం జాతీయ ఎన్సీసీ డే సందర్బంగా వృద్ధాశ్రమానికి వెళ్లారు. కొండపాక మండల పరిధిలోని ఆనంద వృద్ధాశ్రమ నిలయాన్ని సందర్శించి అందులోని వృద్ధులను చేరడానికి గల కారణాలను తెలుసుకున్నారు. వారు విద్యార్థులకు పెద్దవారి పట్ల గౌరవము, వారి యోగక్షేమాలను తెలుసుకోవాలని కోరారు. వృద్ధులను ఒంటరి వారిని చేయవద్దని కుటుంబమంతా కలసి ఉండాలని వారి మనోవేదనను వెలిబుచ్చారు. వృద్ధాశ్రమంలో నివసిస్తున్న వారి జీవన ప్రయాణం వర్ణాతీకంగా ఉందని ఆయనఎన్సిసి అధికారి వెంకటేశం తెలిపారు. ఈ సందర్బంగా విద్యార్థులతో వారు మాట్లాడుతూ బాల్య దశ నుండే తల్లిదండ్రుల పట్ల కుటుంబంలోని పెద్దలపట్ల ప్రేమగా ఉండాలన్నారు. వారి యోగక్షేమాలను తెలుసుకుంటూ ఉండాలని ఎన్సిసి అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆనంద నిలయ నిర్వాహకులు పార్థసారథి,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర సర్వే వివరాలు నమోదు ప్రారంభం

- తప్పులు లేకుండా వివరాలు నమోదు చేయాలి
- ఎంపీడీవో బి.యాదగిరి



నవతెలంగాణ-జగదేవపూర్

గత కొద్దిరోజులుగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి సమగ్ర సర్వే నమోదు వివరాలను శనివారం మండల కేంద్రంలో మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో అంతర్జాలంలో ఇంటింటి సమగ్ర సర్వే వివరాల నమోదును ప్రారంభించారు. అంతర్జాలంలో సర్వే వివరాలను డాటా ఎంట్రీ ఆపరేటర్లు ఏ విధంగా నమోదు చేస్తున్నారని ఎంపీడీవో బి యాదగిరి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్జాలంలో నమోదు చేసేటప్పుడు తగిన జాగ్రత్త లు పాటించాలని సూచించారు. సర్వే ఫారంలో వ్రాసిన వివరాల ప్రకారమే అంతర్జాలంలో నమోదు చేయాలని ఎలాంటి తప్పిదాలు లేకుండా కుటుంబ వివరాలను నమోదు చేయాలని అన్నారు. ప్రతి డాటా ఎంట్రీ ఆపరేటర్ ఒకరోజులో 25 ఫారాలను ఎంట్రీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి మహమ్మద్ ఖాజా మొయినోద్దీన్, పంచాయతీ కార్యదర్శులు సతీష్, వెంకటేష్, ప్రవీణ్, కార్తీక్, డాటా ఎంట్రీ ఆపరేటర్ లు బి ఎల్లయ్య, చిలుముల కృష్ణ, మకిలి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కోర్టు ప్రారంభోత్సవానికి జరిగిన పనుల పరిశీలన

-జిల్లా ప్రధాన న్యాయమూర్తి

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల మండల కేంద్రంలో త్వరలో ప్రారంభించబోయే కోర్టు భవనాన్ని శనివారం సిద్దిపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రమాదేవి పరిశీలించారు. ఈ సందర్భంగా కోర్టు భవనం తోపాటు కోర్టు ఆవరణలో జరిగిన పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జరగబోయే పనులను త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఎస్. సూర్యనారాయణ మూర్తి, సీనియర్ సూపరింటెంట్ రవీందర్, ఆసీఫ్ ఎక్బాల్,శ్రీహరి, తహసీల్దార్ మహమ్మద్ సమీర్ హమ్మద్ ఖాన్, చేర్యాల మున్సిపల్ కమిషనర్ ఎస్.నాగేందర్, చేర్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు భూమిగారి మనోహర్, ఉపాధ్యక్షులు కాటం సురేందర్, సహాయ కార్యదర్శి పర్వతం రాములు, కోశాధికారి అంకని సురేందర్, సీనియర్ న్యాయవాది ఆరెళ్ళ మహేందర్, మెరుగు రమేష్, నీరటి వెంకటేష్ పాల్గొన్నారు.

రాజ్యాంగ దినోత్సవాలను విజయవంతం చేద్దాం

-డీబీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు

నవతెలంగాణ-రాయపోల్



భారత రాజ్యాంగం ఆమోదించబడి నవంబర్ 26 తో 75 యేండ్లు గడుస్తున్న సందర్భంగా రాజ్యాంగ దినోత్సవ ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని డీబీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు అన్నారు. ఆయన మాట్లాడుతూ ఆదివారం మెదక్ జిల్లా కేంద్రంలో జరగబోయే భారత రాజ్యాంగ 75 యేండ్ల దినోత్సవ ఉత్సవాల సదస్సును నిర్వహించడం జరుగుతుం దన్నారు. తరతరాలుగా కుల వ్యవస్థ మూలంగా విద్యకు, ఉపాధికి,సామాజిక,ఆర్థిక రాజకీయ రంగాలకు దూరంగా జీవిస్తున్న కోట్లాదిమంది అణగారిన వర్గాల జీవితాల్లో భారత రాజ్యాంగం వెలుగులు నింపిందన్నాడు. ఆదివారం జరిగే ఉత్సవాల సదస్సుకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకయ్య, హైకోర్టు న్యాయవాది పొన్నం దేవరాజు గౌడ్, దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, బహుజన నాయకులు రాచకొండ వెంకన్న, మెదక్ మున్సిపాలిటీ వైస్ చైర్మెన్ ఆరేళ్ళ మల్లికార్జున గౌడ్ హాజరవుతున్నారని తెలిపాడు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇంట్లో అగ్ని ప్రమాదం

నవతెలంగాణ-సిద్దిపేట



పట్టణంలోని 38 వార్డు పటేల్ పురలోని శశికళ అనే మహిళ ఇంటిలో షార్ట్ సర్క్యూట్‌తో ఒక్కసారిగా మంటలు చెలరేగిన సంఘటన చోటు చేసుకుంది. వెంటనే అక్కడివారు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో అప్రమత్తమైన చుట్టుపక్కల ప్రజలు, ఫైర్ సిబ్బంది నీళ్లతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఇంటిలోని నిత్యవసర వస్తువులు, ఎలక్ట్రానిక్ వస్తువులు కాలిపోయినట్లు ఇంటి యజమానురాలు శశికళ తెలిపారు. దాదాపు రూ.1.50 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు తెలిపారు. సకాలంలో మంటలను అదుపులోకి తేవడంతో ప్రాణం నష్టం తప్పడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ప్రభుత్వం ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని ఆమె కోరారు.


సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-జగదేవపూర్



జగదేవపూర్ గ్రామానికి చెందిన రాగుల కనకయ్య గత కొద్దిరోజులుగా క్రితం అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరగా అధిక మొత్తంలో డబ్బులు ఖర్చు అయ్యింది. కాగా సీఎం సహాయనిధి దరఖాస్తు చేసుకోగా మంజూరైన చెక్కును శనివారం బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో అందించారు. రాగుల కనకయ్య కు రూ.60వేలు మంజూరు అయినా చెక్కును లబ్ధిదారులకు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ చేతుల స్థానిక నాయకులతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు బుద్ధ నాగరాజు, తాజా మాజీ ఎంపీటీసీ కవిత శ్రీనివాస్ రెడ్డి, కిరణ్ గౌడ్, మాజీ కోఆప్షన్ ఎక్బల్, మాజీ కొండపోచమ్మ డైరెక్టర్ కనకయ్య, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్, తాజా మాజీ ఉపసర్పంచ్ బింగి మల్లేష్, రాజు, వార్డు సభ్యులు సత్యం, మహేష్, కరుణాకర్, బీఆర్ఎస్ నాయకులు ఆంజనేయులు ,ఇస్మాయిల్, ఉన్నారు.

మండల స్థాయి చెకుముకి పరీక్ష



నవతెలంగాణ-కొండపాక

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి పరీక్షను సోమవారం కొండపాక ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొని పరీక్ష రాశారు. నాన్ రెసిడెన్షియల్ విభాగంలో విద్యార్థులు ప్రథమ స్థానం, కొండపాక బాలుర పాఠశాల విద్యార్థులకు ద్వితీయ స్థానం, రెసిడెన్షియల్ విభాగంలో పాఠశాల విద్యార్థులకు ప్రథమ స్థానం, కేజీబీవీ విద్యార్థులకు ద్వితీయ స్థానం లభించింది. వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు

అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ -నంగునూరు



నంగునూరు గ్రామ పంచాయతీ పరిధిలో రామచంద్రపురం కాలనీ లో మోతె బాలయ్య ఇంటిలో అక్రమమంగా నిల్వ చేసిన 6 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు రాజగోపాల్ పేట ఎస్సై అసీఫ్ తెలిపారు. నమ్మదగా సమాచారం మేరకు తాను, సిబ్బంది రైడ్ చేయగా 6.00 క్వింటాళ్ల రేషన్ బియ్యం దాదాపు 10 ప్లాస్టిక్ సంచు లలో లభించగా అక్కడే విచారణ చేపట్టామని చెప్పారు. ఇదే గ్రామానికి చెందిన వానరాసి శ్రీనివాస్ రేషన్ బియ్యాన్ని చుట్టుపక్కల గ్రామాల నుంచి తక్కువ రేటుకు రేషన్ బియ్యం కొనుగోలు చేసి పౌల్ట్రీ ఫాం నందు అధిక ధరలకు అమ్మటం కోసం రామచంద్రపురం లోని బాలయ్య ఇంటిలో నిల్వ చేశారని పేర్కొన్నారు. వీటిని సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డి పంచనామా నిర్వహించి పీఎస్ నందు దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు.

మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

-డీఈఓ శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-సిద్ధిపేట

ఆదివారం జరుగు నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షకు ఏర్పాటు పూర్తి చేసినట్లు డీఈవో శ్రీనివాసరెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 1823 మంది విద్యార్థుల కు 9 పరీక్ష కేంద్రాలలో పరీక్ష నిర్వహించ బడుతుందని తెలిపారు. గజ్వేల్ డివిజన్ లో రెండు, హుస్నాబాద్ డివిజన్ లో రెండు, సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఐదు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు ఉదయం 8 గంటల వరకు తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, ఈ పరీక్ష ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. విద్యార్థులు తమ వెంబడి హాల్ టికెట్, బ్లాక్ బాల్ పాయింట్ పెన్ తీసుకొని రావాలని సూచించారు.శీనివాస్, జనవిజ్ఞాన వేదిక ఉపాధ్యక్షుడు వీరయ్య బహుమతులు అందజేశారు.

పాండురంగ ఆశ్రమంలో ప్రత్యేక పూజలు

-రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని భావానందపూర్‌లో గల భావ నంద పాండురంగ ఆశ్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శనివారం కుటుంబ సభ్యుల తో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాండురం గఆశ్రమంలోని రుక్మిణి కృష్ణ భగవాన్ దర్శించుకొని , కళ్యాణంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళ్యాణమూర్తులకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల అనిత పట్టు వస్త్రాలు, బియ్యం సమర్పించారు. అనంతరం ఆశ్రమం మొత్తం కలయ తిరిగి ఆశ్రమ చరిత్ర విశిష్టతను తెలుసుకున్నారు. ఆశ్రమం అన్నప్రాసదాన్ని స్వీకరించారు. అనంతరం ఆశ్రమం నిర్వాహకులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు రాసరాజశర్మ, బావానంద శర్మ, యాదగిరిగుట్ట మున్సిపల్ కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్ యాదవ్, విప్ పీఆర్ఓ అదిమూలం సురేష్, శ్రీ రాంమూర్తి, సత్య ప్రకాష్, తదితరులున్నారు .

విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధికి కృషి చేయాలి

నవతెలంగాణ-కొండపాక



విద్యార్థుల్లో నైపుణ్య అభివృద్ధికి కృషి చేయాలని కుకునూరుపల్లి మండలం ఎంఈఓ బచ్చలి సత్తయ్య తెలిపారు. కుకునూర్ పల్లి మండలం రాముని పల్లి మేదినీపూర్, కోలోనివంపు, బొబ్బాయిపల్లి ప్రాథమిక పాఠశాలలను శనివారం సందర్శించారు ఈ సందర్భంగా ఉపాధ్యాయుల బోధన తీరును పరిశీలించి విద్యార్థుల్లో నైపుణ్య అభివృద్ధికి కృషి చేయాలని చెప్పారు. కనీస సామర్థ్యాలు పెంపొందించి అన్ని అంశాల్లో అవగాహన కల్పించాలన్నారు. వ్యాపారి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన భోజనాన్ని అందించాలి

• జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి

నవతెలంగాణ-సిద్ధిపేట కలెక్టరేట్



ప్రభుత్వ దావఖానలో మంచి నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయంలో శనివారం జిల్లాలోని విద్యా, సోషల్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వెల్ఫేర్, సివిల్ సప్లై, వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలో, అంగన్వాడీ గురుకుల, మోడల్ స్కూలు, కేజీబీవీ, ప్రభుత్వ దావఖానలో మంచి నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని అందేలా చర్యలు తీసుకోవాలి అన్నారు. జిల్లాలోని ఆహారం అందించే ప్రతి ఒక్క విద్యాసంస్థలలో నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని మాత్రమే అందించేలా జిల్లా యంత్రాంగం అప్రమత్తం కావాలని సూచించారు. జిల్లాలో 1శాతం క్వాలిటి కూడా తగ్గకూడదని తెలిపారు. రుచి చూసేందుకు ఒక టెస్టింగ్ అధికారిని నియమించాలని తెలిపారు. ప్రతి విద్యాసంస్థలలో భోజనం మెనూ తప్పనిసరిగా పాటించాలి. జిల్లాలోని అంగన్వాడి లో సైతం నాణ్యమైన భోజనాలు అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారులకు తెలిపారు. జిల్లాలో ఎక్కడ కూడా ఆహారంతో బాగాలేదని, పిల్లలు అస్వస్థతకు గురయ్యారని ఇలాంటి ఏ చిన్న వార్త వచ్చినా అందరి అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటనని హెచ్చరించారు. ఈ సమావేశంతో అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



మద్దూరు



కొండపాక



హుస్నాబాద్‌రూరల్

నవతెలంగాణ-మద్దూరు

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మద్దూరు ఎస్సై షేక్ మహబూబ్ అన్నారు. ఈ సందర్భంగా దూళ్మిట్ట మండలంలోని బైరాన్ పల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో హుస్నాబాద్ షీ టీం బృందం ఆధ్వర్యంలో ఎంఈఓ మీనాంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థి దశ చాలా కీలకం విద్యార్థుల దశను వారే మార్చుకునే అవకాశం విద్యార్థుల చేతుల్లో ఉంటుందని అన్నారు. సైబర్ నేరాలు మన తప్పిదాల వల్లే జరుగుతున్నాయి గుర్తుతెలియని వ్యక్తులు పంపించే లింకులు ఓపెన్ చేయవద్దు, సైబర్ నేరాల బారిన పడితే వెంటనే జాతీయ సైబర్ సెల్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట షీ టీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, హుస్నాబాద్ షీ-టీమ్ బృందం సదయ్య, హెడ్ కానిస్టేబుల్ మహిళా కానిస్టేబుల్ ప్రశాంతి, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

కొండపాక: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని త్రి టౌన్ సీఐ విద్యాసాగర్ అన్నారు. కొండపాక మండలం దుద్దెడ గురుకుల పాఠశాలలో శనివారం మత్తు పదార్థాలపై అవగాహన నిర్వహించారు. కష్టపడి చదివితే భవిష్యత్తు బంగారం అవుతుందన్నారు. తాత్కాలిక ఆనందానికి అలవాటు పడితే భవిష్యత్తు అంధకారమవుతుందన్నారు. గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపల్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్‌రూరల్ : గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు యువత, విద్యార్థులు దూరంగా ఉండాలని హుస్నాబాద్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ సీఐ పవన్ అన్నారు. శనివారం హుస్నాబాద్ పట్టణంలోని మోడల్ స్కూల్, పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు మత్తు పదార్థాలు (నార్కొటిక్ డ్రగ్స్) పై ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలు తీసుకోవడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం చెడిపోయి నేరాలకు పాల్పడే అవకాశాలున్నాయని తెలిపారు. గంజాయి డ్రగ్స్ వంటి వాటికి బానిస అయ్యి బంగారు బావిష్యత్తుని నాశనం చేసుకోవద్దని సూచించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండి తల్లి తండ్రులకు కళాశాలకు మంచి పేరు తేవాలని తెలిపారు. ఎస్సై దామోదర్, సిబ్బంది, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ పాల్గొన్నారు.

బీసీల సమరభేరి జనగణనలో కులగణన చేపట్టాలి

• బీసీ మండల అధ్యక్షులు వల్లపు నర్సింలు

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్



బీసీల సమరభేరి జనగణలో కులగలను చేపట్టాలని పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టి చట్టసభలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని గజ్వేల్ మండలం బీసీ అధ్యక్షుడు వల్లపు నర్సింలు అన్నారు. శనివారం బీసీల కుల గణనపై సమరభేరి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు ఈనెల 25న రవీంద్ర భారతి వేదికగా బీసీల సమరభేరి సదస్సు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఒకేరోజులో బీసీ బిల్లు పెట్టి ఆగమేఘాలపై 10శాతం ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కల్పించిన బీజేపీ సర్కారు, బీసీలు ఏండ్లుగా పోరాడుతున్న పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. చట్టసభలో ఉద్యోగ ప్రమోషన్లు బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలన్నారు. సమరభేరి సదస్సుకు బీసీలు కుల సంఘాలు ప్రతినిధులు భారీగా తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా దర్గా నిర్మాణం

నవతెలంగాణ-రాయపోల్



రామారం శివారులో గల ప్రభుత్వ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా దర్గా నిర్మాణం చేపడుతున్నారని అలాంటి నిర్మాణ పనులను నిలిపివేసే విధంగా చర్యలు తీసుకోవాలని రాయపోల్ తహసీల్దార్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని బీజేపీ మండల అధ్యక్షులు రాజాగారి రాజా గౌడ్ తెలిపారు. శనివారం రాయపోల్ మండల కేంద్రం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దివ్యకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ మండల పరిధిలో రామారం గ్రామ శివారులో సర్వే నంబర్ 481 గల ప్రభుత్వ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండానే ముస్లింలు దర్గా నిర్మిస్తున్నారని అలాంటి నిర్మాణ పనులను నిలిపివేసే విధంగా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. తహసీల్దార్‌ను వివరణ కోరగా రామారం గ్రామ శివారులోని 481 సర్వేనెంబర్ భూమిలో నిర్మాణం చేపడుతున్న పనులను తాత్కాలికంగా నిలిపివేయడం జరిగిందని, పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

హాస్టల్ ప్రహరి గోడ కోసం వినతి పత్రం

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్



సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల సమీపంలో ముదిరాజ్ కులస్తులకు గత ప్రభుత్వం కేటాయించిన ఎకరం స్థలంలో ముదిరాజ్ పిల్లలకు సంబంధించి హాస్టల్ నిర్మించాలన్న ఆలోచనతో ముందుగా ప్రహరీ కూడా కావాలని ముదిరాజ్ సంఘం సభ్యులు శనివారం ఎంపీ రఘునందన్ రావును కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు బైరి శంకర్, తుపాకుల బాల్ రంగం తదితరులు మాట్లాడుతూ ప్రహరి గోడకు సంబంధించి ఎంపీ రఘునందన్ రావు ను కలిసిన వెంటనే స్పందించి రూ.28 లక్షల నిధులను మంజూరు చేస్తున్నట్లు హామీ ఇచ్చినట్లు తెలిపారు. పార్టీలకతీతంగా ముదిరాజ్ హాస్టల్ నిర్మాణ ప్రహరి గోడకు సహకరించిన ఎంపీకి రుణపడి ఉంటామని అన్నారు. త్వరలోనే నిధులు మంజూరు అవుతాయని పని ప్రారంభించి ప్రహరి గోడను పూర్తిస్థాయిలో నిర్మిస్తామని ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులకు తెలిపారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు చింతామడకా రాజన్న, మల్యాల్ కిషన్, జక్కుల సిద్దిరాములు, కొన్నే వెంకన్న, ఎదుళ్ల నర్సింలు, బస్వాపూర్ యాదన్న, మాచపూర్ చంద్రం, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మర్కుక్



మండలంలోని పాములపర్తి గ్రామనికి చెందిన పెద్ద బోయిని కరుణాకర్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. శనివారం మర్కుక్ మాజీ ఎంపీపీ తాండ పాండు గౌడ్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు.

ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం

నవతెలంగాణ-రాయపోల్



మెడిసిటీ ఆసుపత్రి, లైన్స్ క్లబ్ స్నేహ గజ్వేల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో రాయపోల్ మండల కేంద్రంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని మెడిసిటి మార్కెటింగ్ ఇంచార్జ్ కుమారస్వామి, లైన్స్ క్లబ్ స్నేహ గజ్వేల్ లైన్ అధ్యక్షులు మల్లేశం గౌడ్ అన్నారు. శనివారం నిర్వహించిన మెగా వైద్య శిబిరంలో ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మెగా ఉచిత వైద్య శిబిరంలో బిపి, షుగర్ పరీక్షలతో పాటు కంటి పరీక్షలు,గొంతు, వరిబీజం, గుడ్డలు, కణతలు, థైరాయిడ్, గర్భసంచికి సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు, మోకాళ్ళ నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలు తదితర సంబంధించిన వ్యాధులకు మెడిసిటీ డాక్టర్లు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఆపరేషన్లు అవసరం ఉన్నవారికి మెడిసిటీ ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఈ వైద్య శిబిరంలో 120 మందికి బీపీ షుగర్ టెస్టులు చేశారు. 42 మందిని మెడిసిటీ ఆసుపత్రికి రెఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు చంద్రారెడ్డి, ప్రణవి, ప్రీతిశ్రీ,అక్షయ, శేఖర్, సంజయ్, బాబు, రాకేష్ సాయి, లైన్స్ క్లబ్ స్నేహ గజ్వేల్ లైన్ కార్యదర్శి అజయ్ కుమార్ రెడ్డి, కోశాధికారి సత్యనారాయణ, గ్రామ పంచాయతీ కార్యదర్శి శివకుమార్, కాంగ్రెస్ నాయకులు కిష్టారెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నారుమడితో మంచి దిగుబడులు

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్



నారుమడులపై చలి ప్రభావం పడకుండా ప్రత్యేక యాజమాన్య పద్ధతులు పాటిస్తే మంచి దిగుబడులు పొందవచ్చని మండల వ్యవసాయ అధికారి శ్రీనాథ్ తెలిపారు. శనివారం సిద్ధిపేట అర్బన్ మండలంలోని బక్రిచెప్యాల గ్రామంలో నారుమడులను పరిశీలిం చి రైతులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానకాలం పంట కోతలైన వెంటనే రైతులు యాసంగి పంటకు దుక్కులు సిద్ధం చేసుకుని త్వరగా నారు అలికి నాట్లు వేసుకుంటే లాభదాయకంగా ఉంటుందని తెలిపారు. నారుమడిలో మండె కట్టిన విత్తనాలను వేయడం తప్పనిసరిగా అలవాటు చేసుకోవాలన్నారు. నారుపోసుకునే ముందు నారు మడికి సరిపడా సుమారు 2 క్వింటాళ్లు బాగా మాగిన పశువుల ఎరువు/కోళ్ళ ఎరువు, కిలో జింక్ సల్ఫేట్ తప్పని సరిగా వేసుకోవాలన్నారు ఈ జింక్ లోపం వల్ల ఆకులపై తుప్పు మచ్చలు ఏర్పడతాయని ఈ లోప నివారణకుగాను లీటరు నీటికి 2 గ్రాముల జింక్ సల్ఫేట్ కలిపి పిచికారీ చేసుకోవాలని అన్నారు. చలి తీవ్రత ఎక్కువగా ఉంటే స్వర్ణఫాల్/ఫార్ములా - 4వంటి సూక్ష్మపోషకాల మిశ్రమాన్ని 5రోజుల వ్యవధిలో 2సార్లు పిచికారీ చేసుకోవాలన్నారు. కాండం తొలిచే పురుగు బారి నుంచి నారును కాపాడుకునేందుకు, నారు తీయడానికి వారం రోజుల ముందు, 5 సెంట్ల నారుమడికి 800 గ్రాముల కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు వెయ్యాలన్నారు. చలి తీవ్రత ఎక్కువగా ఉంటే అగ్గితెగులు ఆశించే అవకాశం ఉంటుందని ముందు జాగ్రత్తగా లీటరు నీటికి 0.6 గ్రాముల ట్రైసైక్లోజోల్‌ను కలిపి పిచికారీ చేయాలని ఈ పద్ధతులను రైతులు పాటిస్తే ఆరోగ్యవంతమైన నారు పెంచుకొని, తద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ జిల్లా మహాసభలను విజయవంతం చేయండి

-టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తప్పెట్ల యాదగిరి

నవతెలంగాణ-సిద్దిపేట



ఆదివారం సిద్దిపేట పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహిం చే తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్ యుటిఎఫ్) సిద్దిపేట జిల్లా 5వ మహాసభలను విజయవంతం చేయాలని టీఎస్ యూటీఎఫ్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి తప్పెట్ల యాదగిరి పిలుపునిచ్చారు. శనివారం సిద్దిపేట గవర్నమెంట్ ప్రాథమిక పాఠశాలలో ఆయన మాట్లాడారు. ప్రతి రెండేండ్లకు ఒకసారి టీఎస్ యూటీఎఫ్ జిల్లా మహాసభలు నిర్వహింస్తున్నారన్నారు. ఈ మహాసభల్లో విద్యారంగ అంశాలపై లోతైన చర్చ జరుగుతుందన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయుల, విద్యార్థుల కు సంబంధించిన సమస్యలను క్షేత్రస్థాయి లో గుర్తించి, పరిష్కార మార్గాలను సూచించడం జరుగుతుం దన్నారు. ఈ మహాసభల్లో రాబోయే రెండేండ్లకు టీఎస్ యూటీఎఫ్ నూతన జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరుగుతుం దన్నారు. ఈ సమావేశాలకు ముఖ్య అతిథులుగా టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి టీ లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఏ వెంకట్ హాజరవుతారన్నారు. జిల్లాలోని టీఎస్ యూటీఎఫ్ ప్రతినిధులు అందరూ ఈ మహాసభలకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కనకరాజు, నరేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వం అందించిన స్థలం కోల్పోతున్నాను

-మాజీ సైనికుడు మల్లేశం

నవతెలంగాణ-సిద్దిపేట



భారత సైన్యంలో సేవలందించి విరమణ పొందిన తర్వాత తనకు ప్రభుత్వం కేటాయించిన స్థలం ముంపునకు గురి కావడంతో తీవ్రంగా నష్టపోతున్నానని మల్లేశం అనే మాజీ సైనికుడు ఆవేదన వ్యక్తం చేశారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో శనివారం విలేకరులతో మాట్లాడుతూ మాజీ సైనికుల కోట కింద తనకు బెజ్జంకి మండలం దాచారం గ్రామంలోని సర్వేనెంబర్ 124 లో 5 ఎకరాల స్థలం కేటాయించారని తెలిపారు. అప్పటి నుండి ఈ స్థలంలో తానే కబ్జాలో ఉన్నానని, అయితే ఈ స్థలంలో రెండు ఎకరాలు మిషన్ కాకతీయ పేస్ 3 లో ముంపునకు గురవుతుందని తహసీల్దార్ ఆదేశాలు జారీ చేశారన్నారు. తన స్థలంలో మామిడి, జామ, ఉసిరి ,మునగ చెట్ల వంటివి సుమారు వేయ్యి వరకు నాటి జీవనం కొనసాగి స్తున్నానని అన్నారు. దీనిపై సుమారు రూ.25 లక్షల వరకు పెట్టుబడి పెట్టి ఫెన్సింగ్ చేయించానని తెలిపారు. ముంపునకు గురవుతున్న భూమికి బదులుగా భూమి, సాగు చేస్తున్న చెట్లకు తగిన పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.

వర్గీకరణ పేరుతో మాల మాదిగల మధ్య చిచ్చు

-తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్

నవతెలంగాణ-మిరుదొడ్డి



ఎస్సీ వర్గీకరణ పేరుతో బీజేపీ నాయకులు మాల మాదిగల మధ్య చిచ్చు పెట్టి రాజ్యాధికారం కోసమే పాకులాడుతున్నారని మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ అన్నారు. శనివారం దుబ్బాక నుంచి అక్బర్ పేట-భూంపల్లి మండలంకు మాలల పాదయాత్ర చేరుకుంది. అక్బర్ పేట-బొంపల్లి, మీరుదొడ్డి, దుబ్బాక మండలాల మాల మహానాడు నాయకులు పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. రాష్ట్రంలోని భద్రాచలం నుంచి ప్రారంభమైన మాల మహానాడు యాత్ర మిరుదొడ్డి మండలం ధర్మారానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలల పట్ల రాజకీయ నాయకులు చిన్నచూపు చూస్తూ రాజకీయంగా ఎదురకుండా చూస్తున్నారని మండిపడ్డారు. కొంత మంది స్వార్థ రాజకీయం కోసం ఎస్సీ వర్గీకరణ చేయాలని అనడం సిగ్గుచేటని అన్నారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా దళితులంతా ఏకం కావాలని అన్నారు. దళితుల పట్ల చిచ్చు పెడితే ఆధిపత్యం కులస్తులు గెలవచ్చని వారు ఇలాంటి చర్యకు పాల్పడుతు న్నారని మండిపడ్డారు. డిసెంబర్ ఒకటవ తేదీన హైదరాబాద్లో జరిగే మాలల సభకు మాల కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరు హాజరు కాగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నరాజు బట్టి సత్యనారాయణ, వెండి అంజయ్య, రాష్ట్ర పులిబిడ్డ చైర్మెన్ రాకమ్ శ్రీరాములు, జై భీమ్ సైనిక్ గల రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం, రాష్ట్ర సంస్థ చైర్మెన్ ఎల్కా దేవయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మండల యాదగిరి, భీమసేన, జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్‌లో తనిఖీ

-జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ స్వాతి రెడ్డి

నవతెలంగాణ-సిద్ధిపేట



పట్టణంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ స్వాతి రెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికారసంస్థ, సిద్దిపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్ పర్సన్ కె. సాయి రమాదేవి ఆదేశాల మేరకు పాఠశాలను తనిఖీ చేసినట్లు తెలిపారు. డ్రైనేజీ వ్యవస్థ, వాష్ రూములు సరిగా లెవన్నారు. డైట్ చార్ట్ ప్రకారం పిల్లలకు ఆహారం అందించబడట్లేదు అని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడగా గతంలో ఆహార పదార్థాలలో గాజు ముక్కలు పురుగులు వచ్చాయని తెలిపారని, భోజనం రుచికరంగా ఉండటం లేదని తెలిసిందన్నారు. తనిఖీలో 5 మంది పిల్లలు జ్వరం, కడుపు నొప్పితో బాధపడుతున్నట్లు తెలిసిందని, ప్రాంగణంలో మందులు అందుబాటులో లేవన్నారు. ఈ కార్యక్రమములో ఇన్చార్జి ప్రిన్సిపాల్ అస్మా పాతిమా, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఏ. శ్రీకర్ రెడ్డి, న్యాయసేవ సిబ్బంది శ్రీనివాస్ పాల్గొన్నారు.

పాఠశాలల్లో విరివిగా మొక్కలు నాటాలి

-డీపీఓ దేవకిదేవి

నవతెలంగాణ-బెజ్జంకి



పాఠశాలల్లో విరివిగా కరివేపాకు, మునగా మొక్కలు నాటాలని డీపీఓ దేవకిదేవి సూచించారు. శనివారం మండల పరిధిలోని గుగ్గిల్ల ప్రభుత్వోన్నత పాఠశాలను డీపీఓ దేవకిదేవి ఎంపీడీఓ ప్రవీణ్, ఎంపీఓ మంజులతో కలిసి సందర్శించారు. అనంతరం పాఠశాల అవరణంలో డీపీఓ దేవకిదేవి కరివేపాకు మొక్కను నాటారు. పంచాయతీ కార్యదర్శి జీవన్ రెడ్డి,ప్రధా నోపాధ్యాయుడు ఓదేలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రసవత్తరంగా సీఎం క్రికెట్ కప్పు

నవతెలంగాణ-సిద్ధిపేట



సీఎం రేవంత్ రెడ్డి బర్త్ సందర్భంగా నిర్వహిస్తున్న సీఎం క్రికెట్ కప్పు టోర్నీ రసవత్తరంగా జరుగుతున్నది. నిర్వాహకులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ శనివారం మేడిపల్లి, లెజెండ్ గట్ల మల్యాల మధ్య మ్యాచ్ జరగకగా మేడిపల్లి విజయం సాధించిందని, కింగ్స్ 11, కేజీబీ కింగ్ మధ్య మ్యాచ్ జరగగా కేజీబీ కింగ్స్ విజయం సాధించినట్లు తెలిపారు. జై భీమ్ యూత్, ఖాతా కేసీసీ జట్ల మధ్య మ్యాచ్ జరగగా జై భీమ్ యూత్ విజయం సాధించినట్లు తెలిపారు.కేసీటీ, అంబేద్కర్ యువసేన జట్ల మధ్య మ్యాచ్ జరగగా కేసీటీ జట్టు విజయం సాధించినట్లు తెలిపారు. ప్రతిభ చూపిన క్రీడాకారులకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అందించినట్లు తెలిపారు.

మాలల సింహగర్జనను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-కొండపాక

డిసెంబర్ 1న హైదరాబాదులోని పెరేడ్ గ్రౌండ్‌లో లక్షలాదికమందితో నిర్వహించే మాలల సింహ గర్జన సభను విజయవంతం చేయాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ జిల్లా కన్వీనర్ గుడిమల్ల సత్తయ్య కోరారు. శనివారం కొండపాక మండల కేంద్రంలోని మాల సంక్షేమ సంఘం భవనంలో గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పెరిగిన జనాభా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్ పెంచాలన్నారు. వర్గీకరణ ప్రక్రియను నిలిపివేసి సంక్షేమ ఫలాలు, దళిత బంధు లబ్ధిదారులను కులాల వారిగా ఎంపిక చేయాలన్నారు. అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల్లో పెండింగ్‌లో ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు జంజీరపు ఎల్లేష్, మేడిపల్లి భాగయ్య, ఆరుట్ల నర్సింలు, జంజరపు మల్లేష్, ఆరుట్ల చంద్రయ్య, ముచాల రాజు, మేడిపల్లి ఎల్లేష్ పాల్గొన్నారు.

ఘనంగా ఆర్ఎస్పీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-బెజ్జంకి



మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద స్వేరోస్ నెట్వర్క్ వ్యవస్థాపకుడు డా.ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలను శనివారం స్వేరోస్ నెట్వర్క్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొర్ర సురేష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణి చేశారు. సీనియర్ స్వేరో బోనగిరి ప్రభాకర్, బీఆర్ఎస్ నాయకులు పెద్దోళ్ల శ్రీనివాస్ యాదవ్, ఎలుక దేవయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం మండలాధ్యక్షుడు దీటి బాలనర్స్, ఎమ్మార్పీఎస్ నాయకులు చింతకింది పర్శరాం, లింగాల బాబు, పీపీఎల్ నాయకులు బోనగిరి ఆనంద్, సంగెం రూపేష్, మంకాలి రాజు, పాల్గొన్నారు.

కేసీఆర్ సినిమాను తిలకించిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-సిద్దిపేట



మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆధ్వర్యంలో పట్టణ బాలాజీ థియేటర్‌లో ప్రదర్శించిన కేసీఆర్ (కేశవ చంద్ర రామవత్) సినిమాను బీఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులతో కలిసి సిద్దిపేట మున్సిపల్ మాజీ చైర్మెన్ కడవేరుగు రాజనర్సు తిలకించారు. ఆయన మాట్లాడుతూ సినిమాలో తెలంగాణ యాస, భాషను చక్కగా తెరకెక్కించారని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత తెలంగాణ రాష్ట్రం సినిమాలకు చక్కటి వేదిక అయ్యిందని అన్నారు. సినిమాలో నటించిన నటి నటులం దరికి తమ అభినందంనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

అభివృద్ధికి పట్టం కట్టిన మహారాష్ట్ర ప్రజలు

నవతెలంగాణ-సిద్ధిపేట



మహారాష్ట్రలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు అభివృద్ధిని కోరుకున్నారని, అందుకే బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమికి రెండోసారి అధికారం కట్టబెట్టారని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చొప్పదండి విద్యాసాగర్ అన్నారు. సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు కోడు నరేష్ ఆధ్వర్యంలో మహారాష్ట్రలో బీజేపీ గెలుపు సందర్భంగా పాతబస్టాండ్ సర్కిల‌లో టపాసులు పేల్చి, స్వీట్స్ పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాహుల్, సురేష్, సాయి బాబా, సంతోష్, ఎల్లం గౌడ్, మహేష్, శ్రీనివాస్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

తులం బంగారం మాట మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం

-నిరుపేదల ఇండ్లు జాడలేవు
-భయంతో బతుకుతున్న తెలంగాణ రైతులు
-బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పనిగట్ల శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పనిగట్ల శ్రీనివాస్ గౌడ్ స్థానిక నాయకులతో కలిసి శనివారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసే పనిలో ఉందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ పూర్తిగా విఫలమైందన్నారు. అలాగే రేవంత్ రెడ్డి కుటుంబం తమ గ్రామంలో ఉన్నటువంటి ప్రజల పట్ల వారి జులుం భరించలేక ఆత్మహత్యలు కూడా చేసుకుంటున్నారని తెలిపారు. అంతేకాకుండా అలాగే ఆడకూతుర్ల వివాహానికి తులం ఇస్తానన్న కాంగ్రెస్ పెళ్ళిల ముహూర్తాలు దాటిన పెళ్లిళ్ల జరిగిపోయిన తులం బంగారం కోసం ఎందుకు మాట్లాడడం లేదని ఎద్దేవాచేశారు. రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయలేదని రైతులను పట్టించుకున్న పాపాన పోవడం లేదని గుర్తు చేశారు. ఇవాళ రాష్ట్రంలో రైతులు కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తుందో అని భయంతో బతుకుతున్నారని అన్నారు. మళ్ళీ వచ్చే ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమే అని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉంటేనే రైతులు, ప్రజలు సంతోషంగా బ్రతుకుతారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు బుద్ధ నాగరాజు, తాజా మాజీ ఎంపీటీసీ కవిత శ్రీనివాస్ రెడ్డి,



కిరణ్ గౌడ్, మాజీ కోఆప్షన్ ఎక్బల్, మాజీ కొండపోచమ్మ డైరెక్టర్ కనకయ్య, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్, తాజా మాజీ ఉపసర్పంచ్ బింగి మల్లేష్, వార్డు సభ్యులు సత్యం, మహేష్, కరుణాకర్, బి ఆర్ ఎస్ నాయకులు ఆంజనేయులు, ఇస్మాయిల్, క్రాంతి కుమార్, తదితరులు ఉన్నారు

మాట నిలబెట్టుకోవడం కోసం ప్రజాపాలన

నవతెలంగాణ-గజ్వేల్



ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకోవడం కోసం సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజాపాలన కొనసాగి స్తూ ప్రజల ఆదరణ పొందు తుంటే ప్రతిపక్షాలు చూసి ఎరువలేక రోజు కూడా రామ లేవనెత్తుతూ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని ప్రయత్నాలు చేస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నాయకులు జంగం రమేష్ గౌడ్, ఊడేం శ్రీనివాస్ రెడ్డి, జాకీర్‌లు అన్నారు. గజ్వేల్ పట్టణంలో మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలో ఉన్న లేకున్నా ప్రజా సంక్షేమ కోసం పాటుపడుతున్న ప్రజా పార్టీ అని, గత ప్రభుత్వం కేవలం కమిషన్ల పనులు మాత్రం చేసి ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు. ముఖ్యమంత్రి హోదాలో కేసీఆర్ గజ్వేల్ పట్టణానికి మొదటిసారి వచ్చినప్పుడు ఐదువేల ఇండ్లు కట్టిస్తా మని చెప్పి మాట మాట తప్పాం న్నారు. గత పాలకుల మోసపూరిత మా టలు నమ్మే మరోసారి అవకాశం ఇస్తే ఎమ్మెల్యే గా ఉండి నియోజకవర్గానికి ఒకసారి కూడా రాకుండా కేసీఆర్ ఫామ్ హౌస్ కే పరిమిత అయ్యారని ఇప్ప టికైనా నియోజకవర్గ ప్రజల సమస్యలు అసెంబ్లీలో ప్రస్తావించి సమస్యలు తీర్చాలని వారు డిమాండ్ చేశారు.

పాఠశాల ఆవరణలో శోభనిచ్చే పూల మొక్కలు

నవతెలంగాణ-తొగుట



పాఠశాల ఆవరణలో శోభ నిచ్చే పూల మొక్కలు విద్యార్థులు, ఉపాధ్యాయులు నాటారు. శనివారం మండలంలోని గుడికందులో ఉన్నత పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు విద్యార్థినీ, విద్యార్థులు విరివిగా మొక్కలు నాటారు. శోభ నిచ్చే పూల మొక్కల్ని ఉపాధ్యాయులే కొనుగోలు చేసి విద్యా ర్థినీ విద్యార్థులచే నాటించారు. అందాన్ని ఇచ్చే పూల మొక్కల్లో ఆర్కే ఫామ్, గండి ఫామ్, క్రోటన్, గులాబీ, పారిజాతం, నూరు వరాలు, సిద్దిపేట అటవీ శాఖ వారి ఆక్సిజన్ పార్కు నుంచి సేకరించారు. వీటిలో బిగునోనియా, టెర్మనేలియా మెంట లిటీ జకరండా, తబోబయ హౌలందియా, శ్రీగంధం, బాదం, ఈత, వెదురు మొక్కలు ఉన్నాయి. మొక్క ల ప్రాధాన్యత ఆరోగ్య పరిరక్షణ వృక్షాల వల్ల కలిగే ప్రయోజనాలను అధికంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరపాటకం అంజిరెడ్డి, ఉపాధ్యాయులు సోమ గారి నాగిరెడ్డి, వేణుమాధవ్, హను మారెడ్డి, బిక్ష పతి, రవీందర్ రెడ్డి, సిఆర్పి వెంకటస్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

పార్టీ విజయంతో సంబరాలు

నవతెలంగాణ-గజ్వేల్ : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధించిన సందర్భంగా గజ్వేల్ అంబేద్కర్ చౌరస్తాలో విజయో త్సవ సంబరాల్లో పార్టీ నాయకు లు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో పార్టీ నాయకులు మనోహర్ యాదవ్, అశోక్ గౌడుపార్టీ సీనియర్ నాయ కులు యెల్లు రామ్ రెడ్డి, ఉప్పల మధుసూదన్ కోదండం శ్రీనివాస్ రెడ్డి, నత్తి శివకుమార్ పెండ్యాల శ్రీనివాస్, బీజేపీ గజ్వేల్ పట్టణ, మండల ఉపాధ్యక్షులు నాయిని సందీప్, తదితరులు పాల్గొన్నారు.

పాండురంగ ఆలయ ఉత్సవాలకు సర్వం సిద్ధం

నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని అంతారం గ్రామంలో గల రుక్మిణి పాండురంగ ఆలయ ఉత్సవాలకు సర్వం సిద్ధమైంది. రేపటి(ఆదివారం) నుంచి ఈనెల 29 వరకు అంగరంగ వైభవంగా ఉత్సవాలు జరగనున్నాయి. ఈ ఆలయంలో సమాధు లు ప్రతిష్ఠించిన రుక్మిణి పాండురంగ విగ్రహాలు, చంద్రభాగం వంటి వాటి గురించి అనేక కథలు ఉన్నాయి. జీవన్ముక్తుల వారి ఉత్సవాలు ప్రతీయేటా కార్తీక బహుళదశమి నుంచి చతుర్దశి వరకు జరుగుతాయి. ఇక్కడ జరిగే రథోత్సవం అందరినీ కనుల విందు చేస్తోంది. ఇప్పటికీ ఈ ఆలయంలో ఆలయ పీఠాధిపతి బాలరాజ్ మహారాజ్ ఆధ్వర్యంలో ఇక్కడ నిత్య శాశ్వత పూజ, అర్చన కార్యక్రమం జరుగుతుంది. ఇక్కడ జరిగే నవ్వత్ నగారా నీ కార్యక్రమం ఆనాటి నుండి ప్రాచుర్యం పొందింది. చాలా ఈ సంవత్సరం జీవన్ముక్త మహారాజు ఆలయ ఉత్సవాల్లో భాగంగా ఈనెల 25వ తేదీన శిఖర స్థాపన, 26వ తేదీన గరుడవాహనము, 27వ తేదీన మహా పూజ, 28వ తేదీన గోపాల్ కాళ, 29వ తేదీన రథోత్సవం వంటి కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ పీఠాధిపతి బాల్ రాజ్ మహారాజ్ వివరించారు.

సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం

-కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియెజికవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్



నవతెలంగాణ-తొగుట

సీఎంఆర్ఎఫ్ చెక్కులు నిరుపేదలకు వరం లాటిదని కాంగ్రెస్ దుబ్బాక నియెజికవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. శనివారం మండల పరిధిలోని పెద్దమ సాన్ పల్లి గ్రామానికి చెందిన వెంకట్ గౌడ్ కు రూ. 17, 500, గుడికందుల గ్రామానికి చెందిన మహిపాల్ రెడ్డి కి రూ. 60వేల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భాగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ కోఆర్డినేటర్ చెరుకు విజయ రెడ్డి (అమర్), కాన్గల్ సొసైటీ డైరెక్టర్ నారా యణ రెడ్డి, జిల్లా నాయ కులు మైపాల్ రెడ్డి, సోలి పేట ప్రసాద్ రెడ్డి, పద్మకార్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, మాస్టి కనకయ్య, బుచ్చా గౌడ్, లాల్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

రామకోటి రామరాజు చిత్రకళ అమోఘం

నవతెలంగాణ-గజ్వేల్



సత్యసాయి బాబా వారి 99వ జయంతి సందర్భంగా గజ్వేల్ సత్యసాయి మధిరంలో శ్రీరామకోటి భక్త సమాజం అధ్యక్షులు రామకోటి రామరాజు ఉలువలతో రూపొందించిన భారీ సాయిబాబా చిత్రాన్ని శనివారం ఎఫ్డీసీ మాజీ చైర్మెన్ బూర్గుపల్లి ప్రతాప్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామకోటి రామరాజు తనలో ఉన్న అద్భుత కళను ఉపయోగించి ఈ సాయిబాబా అద్భుత చిత్రం వేయడం అమోఘం అన్నారు. ఎన్నో చిత్రాలను ఎన్నో రకాలుగా భక్తితో చిత్రించి అందరి అభినందనలు అందుకుంటున్న రామకోటి రామరాజు ధన్యుడని కొనియాడారు. ప్రపంచ వ్యాప్తంగా సాయిబాబా చేస్తున్న సేవలు అమోగం అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈవో యెలగందుల సుకెందర్ సార్, కన్వీనర్ చెలిమేటి వెంకటేశం, కౌన్సిలర్స్ గంగిశెట్టి చందన రవేందర్, గుంటుకు రాజు, నావజ్ మీరా, మాలే శంకరయ్య, పాల్గొన్నారు.

అప్రజాస్మికంగా మహాలో విజయం

నవతెలంగాణ-గజ్వేల్



దేశ సంపదను దోచుకోవడానికి కార్పొరేట్ శక్తులతో కుమ్ముకై అప్రజాస్మికంగా మహారాష్ట్రలో బీజేపీ విజయం సాధించిందని గజ్వేల్ ఏఎంసీ వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్ అన్నారు. గజ్వేల్‌లో ప్యాక్స్ మాజీ చైర్మెన్ వెంకట్ నర్సింహారెడ్డి గజ్వేల్ మున్సిపల్ కొఆప్షన్ మెంబర్ గంగిశెట్టి రాజు సమీర్ వహీద్‌తో కలిసి గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద జార్ఖండ్లో కాంగ్రెస్, వయనాడులో ప్రియాంక గాంధీ విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సీట్లు పంచి సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారాన్ని అడ్డుపెట్టుకుని దేశంలోని కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాడానికి అవినీతిపరులంతా ఏకమై మహారాష్ట్రలో రాజకీయ చక్రం తిప్పారని దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా మతాల మధ్య కులాల మధ్య చిచ్చులు రేపుతూ అధికారం చేజిక్కించుకుంటున్న భాజాపాకు రాబోయే రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. వయనాడు ప్రజలకు గజ్వేల్ కాంగ్రెస్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నక్కా రాములు గాడేపల్లి శ్రీను, మతిన్, జహీర్, అజహర్ అజ్గర్ కన్నాయాధవ్ గుంటుకు శ్రీను ఉడెం శ్రీనివాస రెడ్డి, అంధిపూర్ బలరాజ్ గౌడ్, డప్పు గణేష్, కోడకండ్ల బాలు, సురేష్, నంగునూరు సత్యనారాయణ పాల్గొన్నారు.